# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 28, జూన్ 2024 16 పేజీలు




## ఆగష్టుకు ముందే..

# రుణమాఫీ

## అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం

**ఇందిరమ్మ రాజ్యస్థాపనే ధ్యేయం**

**మిషన్ భగీరథ పేరుతో బీఆర్ఎస్ వేలకోట్లు దండుకుంది**

**రూ.70 లక్షల కోట్ల అప్పులు మిగిల్చింది గత పాలకులు**


**సీతారామా జలాలతో ఈ ప్రాంతం సస్యశ్యామలం**

**కొత్తగూడెంను ఆదర్శంగా తీర్చిదిద్దుకుందాం**

**రూ.128.48 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం**

**రైతు రుణమాఫీని ఎవరూ అడ్డుకోలేదు : డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క**

**పాల్గొన్న మంత్రులు కోమటిరెడ్డి, తుమ్మల, పొంగులేటి**



కొత్తగూడెం, జూన్ 27 - ప్రభాతవార్త: ప్రజా ఆకాంక్షలు, కోర్కెల మేరకు అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించడమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. గురువారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రంలో రూ.128.48 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొగులేటి శ్రీనివాసరెడ్డిలతో కలిసి డిప్యూటీ సీఎం

2వ పేజీలో...



2 లో..

## వచ్చే ఆగష్టు నాటికి కరకట్ట నిర్మాణం

# పూర్తి చేసేలా సన్నాహాలు

-స్లూయిస్‌ల పటిష్టతకు ప్రణాళికలు సిద్ధం చేయండి

-వైఎస్సార్ హాయాంలోనే సీతారామ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన

-ప్రాజెక్టు పనులను పూర్తి చేయకుండా కాలయాపన చేసిన గత ప్రభుత్వం


-పనులు పూర్తి చేసి 6.74లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తాం

-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



## సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్

# సక్సెస్



16 లో..




# ఆగష్టుకు ముందే రుణమాఫీ

(మొదటి పేజీ తరువాయి..)

శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పోస్టాఫీస్ సెంటర్ వదనద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మట్లాడుతూ... అమృత్ పథకంలో భాగంగా రూ.124.48 కోట్ల మంచినీటి పథకం, రూ.4 కోట్లతో రోడ్లు, డ్రైనేజీల పనుల భూమి పూజచేసి ప్రారంభించారు. త్వరలో పనులు ప్రారంభించి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పదేల్లలో ప్రజలు పెదనద ఎతునతన దగా పడ్డారని, కానీ ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కోరం కనకయ్య, రాందాస్ నాయక్, డాక్టర్ తెల్లం వెంకట్రావ్‌లతో కలిసి శంకుసానథ్రపన చేశారు. ఎన్నికల సమయంలో ఏవైతే హామీలను ఇచ్చామో వాటిని తూచా తప్పకుండా పాటిస్తామని, ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలవుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేయదని, రైతు భరోసా ఇవ్వదని కొందరు పనిగట్టుకొని ప్రజలకు మాయమాటలు చెప్తున్నారని మండిపడ్డారు. ఆగస్టు 15 నాటికి రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని, ఆరునూరైనా ఆగస్టు కంటే ముందే రుణమాఫీని అమలు చేసి తీరుతామన్నారు. విధి విధానాలు ఖరారైన మరుక్షణమే రైతుభరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, ఇది కేవలం ప్రజల కోసమే పనిచేస్తుందని అన్నారు. రూ.125 కోట్లతో అమృత్ పథకం కొత్తగూడెంలో అవసరం ఉందంటే గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పేరుతో ఏం చేసిందన్నారు. కేసీఆర్ రూ.42 వేల కోట్లను ఖర్చు పెట్టిన చూపించి వేల కోట్లు దండుకున్నారని మండిపడానడరు. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఉందని, భువనగిరి, ఆలేరు, భద్రాద్రి కొత్తగూడెం లాంటి ప్రాంతాల్లో నీరు లేక ప్రజలు అల్లాడి పోతున్నారని, మొన్నటికి మొన్న ట్యాంకర్ల ద్వారా ప్రజలు నీటిని కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. అనేక పథకాలు పేరుతో కేసీఆర్ రూ.70 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్ర ప్రజల నెతినతన అప్పులు కుంపటి పెట్టారన్నారు. సీతారామా ప్రాజెక్టు పేరుతో అశ్వాపురం మండలంలో నిర్మిస్తున్న పథకం రూపురేఖలు మార్చి ప్రాజెక్టు నిర్మాణ వ్యయాన్ని అమాంతం పెంచేశారని, రూ.9 వేల కోట్లను ఖర్చు చేసిన గత పాలకులు ఒక్క ఎకారకు కూడా నీరివ్వలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు నల్గొండ ఇతర జిల్లాల్లో భూములను గోదావరి జలాలు తడుపుతాయని, అయితే సీతారామా ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, ఇల్లెందు, పినపాక, అశ్వారావుపేట తదితర నియోజకవర్గాలకు పెద్దగా లాభం చేకూరడం లేదని, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మా దృష్టికి తీసుకొచ్చారని, అవసరమైతే అదనపు కాల్వలు నిర్మించి కొత్తగూడెం నియోజకవర్గంలోని ప్రతీ ఎకరాకు నీరందేలా కృషి చేస్తామని అన్నారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అశ్వాపురం వదనద పంప్‌హౌస్ ఫేస్1కు ట్రైల్ రన్ నిర్వహించారని, ఈ సందర్భంగా ఆయన గోదావరి తల్లికి దండాలు పెట్టారని చెప్పారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కొత్తగూడెం - పాల్వంచను కలుపుతూ మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు తమ దృష్టిలో ఉందని, దానిని పరిష్కరిస్తామని, బైపాస్ రోడ్డు కోసం అటవీ అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేపడతామని, కొత్తగూడెం థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు స్టేజ్ 1,2,3,4లు మూతపడి ఉన్నాయని, నీళ్లు, బొగ్గుతో పాటు తదితర వనరులు అందుబాటులో ఉన్నా మూలంగా సూపర్ క్రిటికల్ టెక్నాలజీ ద్వారా ప్రారంభించేందుకు చరనయలు తీసుకుంటామని చెప్పారు. కొత్తగూడెం కేంద్రంగా ఐటీ హబ్ ఏర్పాటు చేస్తామని, ఇందుకోసం సింగరేణి యాజమాన్యంతో చర్చలు జరపబోతున్నామని అన్నారు. పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెం నియోజకవర్గ ప్రాథమిక అవసరాలను తీరుస్తూ మానవ వనరులను అభివృద్ధి చేస్తూ ప్రజలకు సుపరిపాలన అందిస్తామని అన్నారు.

అనంతరం రాష్ట్ర వనయవసాయ, మార్కెటింగ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.... వ్యవసాయ, మార్కెటింగ్ శాఖా మంత్రిగా సుధీర్ఘకాలం పాటు కొనసాగే అవకాశాన్ని ప్రజలు తనకు కల్పించారని, తాను ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి ప్రారంభించానని అన్నారు. సీతారామా ప్రాజెక్టు పంపుహౌస్ ఫేస్1ని ప్రారంభించామని, ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి జలాలలో సస్యశ్యామలంగా మారేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వరకు 6 లైన్ల జాతీయ రహదారి అనుమతులు వచ్చాయని, విజయవాడ నుంచి జగ్దల్‌పూర్ వరకు జాతీయ రహదారి పనులు ప్రారంభిస్తామని, కొత్తగూడెం నుంచి వలిగొండ నేషనల్ హైవే పనులు త్వరలో ప్రారంభం అవుతాయని అన్నారు. కొంత ఆలస్యమైనప్పటికీ రైతు భరోసా డబ్బులు అర్హుల ఖాతాల్లో జమవుతాయని, ఎలాంటి భయాందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వ్యవసాయం పరంగా కొత్తగూడెం జిల్లాను పరుగులు పెట్టిద్దామని, పామాయిల్‌కు కేరాఫ్ అడ్రస్ కొత్తగూడెంగా మారుద్దామని, ఇందుకోసం జిల్లాలోని అధికారులంతా సమన్వయంతో ముందుకు పోతూ అంతా కలిసికట్టుగా పనిచేద్దామని చెప్పారు.

జిల్లా ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ... ఉమ్మడి ఖమ్మం జిల్లా పోరాటాల జిల్లా అని, జిల్లా ఇంచార్జి మంత్రి, రోడ్లు భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. భూమిపూజ చేసిన మంచినీటి పథకాన్ని ఐదారు నెలల్లో పూర్తి చేసి ప్రజల చెంతకు చేరుస్తామని చెప్పారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వరకు జాతీయ రహదారి పనులకు కేంద్ర ఉపరితల రవాణా మంత్రి నితిన్ ఘట్కరితో చర్చించి అనుమతులు తీసుకున్నామని, త్వరలో పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. హైదరాబాద్ నుంచి భద్రాచలం వరకు రూ.20,200 కోట్లతో మరో జాతీయ రహదారి ఏర్పాటు చేస్తామని, దాని పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా అర్హుల దరి చేరుతాయని, ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు కొందరు తప్పుడు ప్రచారాలు మొదలు పెట్టారని, దానిని ప్రజలు నమ్మవద్దని అన్నారు.

రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... రీ డిజైన్ పేరుతో గత పాలకులు సీతారామా పేరు మార్చి వ్యయం పెంచేశారని, రూ.9 వేల కోట్లు వెచ్చించి బూడిదలో పోసిన పన్నీరులా చేశారని పంచాయతీరాజ్, రెవెన్యూ, సమాచారశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మాయమాటలతో ప్రజలను పదేళ్లపాటు మోసం చేసిన బీఆర్ఎస్‌కు ప్రజలు సరైన గుణపాఠం చెప్పారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని, రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ రాజ్య ఫలాలు అందుతాయని, సీఎం రేవంత్‌రెడ్డి ఈ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సంసిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పచ్చిపులుసు నవీన్ (తీన్మార్ మల్లన్న), జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, మున్సిపల్ కమిషనర్ శేసాంజన్ స్వామి, ఇంజనీర్లు రవికుమార్, రాము, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వచ్చే ఆగష్టు నాటి కరకట్ట నిర్మాణం పూర్తి చేసేలా సన్నాహాలు

భద్రాచలం, ప్రభాతవార్త :

బడుగు, బలహీన వర్గాల ప్రజలు, రైతన్నలు, యువత, ఆడబిడ్డలందరిని దృష్టిలో ఉంచుకుని వారికి అన్ని విధాల సహకరించి ప్రభుత్వం తరుపున విడుదలయ్యే అన్ని సంక్షేమ పథకాలు అందించి వారిని అభివృద్ధిలోకి తీసుకురావడానికి ఇందిరమ్మ ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, పంచాయతీరాజ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం భద్రాచలంలోని గోదావరి వరదలు, ముంపుకు గురయ్యే గ్రామాలను వరద తాకిడికి గురికాకుండా నూతనంగా నిర్మిస్తున్న కూనవరం రోడ్డులోని కరకట్ట ప్రదేశాలను ఆయన పరిశీలించారు. గోదావరి వరదల ప్రభావం ఎంత మేరకు వస్తే గ్రామాలు ముంపునకు గురవుతాయని సంబంధిత సీఈని అడిగి తెలుసుకుని రూ.33 కోట్లతో నిర్మాణం చేపడుతున్న కరకట్ట ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ .. ప్రతి సంవత్సరం గోదావరి వరదల వలన ఆదివాసీ గిరిజన గ్రామాలలోని గిరిజన కుటుంబాలు వరదల వలన చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, అది దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్



ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కరకట్ట నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. వచ్చే సంవత్సరం ఆగష్టు నాటిని పూర్తి స్థాయిలో కరకట్ట నిర్మాణం పూర్తి చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హయాంలో సీతారామ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, ప్రాజెక్టు నిర్మాణానికి రూ.24కోట్లు మంజూరు చేయడం జరిగిందని, సుమారు రూ.2.7లక్షల ఎకరాలకు నీరందించడానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన ఆ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో నిర్మాణం చేయకుండా కాలయాపన చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలల వ్యవధిలో మూడు నెలలు ఎంపీ ఎలక్షన్‌ల కోడ్ ఉన్నందు వలన పనులు చేయలేకపోయామని ప్రస్తుతానికి బీద ప్రజానీకానికి ఇబ్బందులు కలుగకుండా ఈ రోజు సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించడానికి ట్రయల్ రన్ ప్రారంభించామని అది విజయవంతం అయిందని, దాదాపు 15 క్యూసెక్కుల నీరు విడుదల చేయనున్నామని ఆయన అన్నారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో మొత్తం నాలుగు పంపుల ద్వారా 104 కిలోమీటర్లు నీటి సరఫరాకు ప్రధాన కాలువలు పూర్తి చేశామని, ఈ కాలువకు ఏన్కూరు వద్ద నాగార్జునసాగర్ కాలువకు అనుసంధానం చేయనున్నామని, తద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 1.20 లక్షల ఎకరాలకు మొదటి విడతల వారీగా సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేసి ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని 6.74లక్షల ఎకరాల సాగునీరు అందిస్తామని ఆయన అన్నారు.

అనంతరం గోదావరి కరకట్ట పక్కన ఉన్న విస్తా కాంప్లెక్స్ దగ్గరలోని పంపింగ్ స్లూయిస్ పాయింట్‌లను పరిశీలించి వరద ఎక్కువైనప్పుడు ఎన్ని క్యూసెక్కుల నీరు దీని ద్వారా గోదావరి సంబంధిత సీఈను అడిగి తెలుసుకుని అక్కడ పర్మినెంట్‌గా పంపింగ్ ఏర్పాటు చేయాలని, గేట్లు కూడా నిర్మాణం చేయాలని, వర్షాకాలం అనంతరం దీనికి సంబంధించిన పనులు ప్రారంభించాలని, అందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లాకలెక్టర్‌ను ఆదేశించారు. ఆదివాసీ గిరిజన గ్రామాల ప్రజలు గోదావరి వరదలు వచ్చినప్పుడు అధైర్య పడకుండా అధికారులు సూచించిన ప్రకారం వరద తాకిడి రాకముందే అధికారులు చూపిన ప్రదేశాలకు చేరుకోవాలని, తప్పకుండా అధికారులు అన్ని సౌకర్యాలు కల్పిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శానసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు, వైరా శాసనసభ్యుడు రామదాసు నాయక్, అశ్వారావుపేట శాసనసభ్యుడు జారే ఆదినారాయణ, ఇల్లందు శాసనసభ్యుడు కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఐటిడిఏ పీవో రాహుల్, సీఈ శ్రీనివాసరావు, ఈఈ రాంప్రసాద్, డీఈ మస్తాన్‌రావు, ఏఈ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మనీ సర్క్యులేషన్ స్కీమ్ పేరిట అమాయకులను మోసగించిన ముగ్గురు ఘరానా మోసగాళ్ళ అరెస్ట్

నేలకొండపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:

అతి సునాయాసంగా డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో ఎటువంటి అనుమతులు లేకుండా ప్రారంభించిన వెబ్‌సైట్ లింక్ ద్వారా మనీ సర్క్యులేషన్ స్కీమ్‌తో అక్రమాలకు పాల్పడుతూ అమాయకులను మోసగించి భారీగా రూ.9,57,90,308లను నగదును దోచుకున్న ముగ్గురు ఘరానా వ్యక్తులను గురువారం నేలకొండపల్లి పోలీసులు అరెస్ట్ చేసారు. ఇందుకు సంభందించి పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండాకు చెందిన భూక్య వీరన్న ప్రయివేట్ జాబ్ చేస్తూ సునాయాసంగా డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో మనీ సర్క్యులేషన్ స్కీమ్‌ను హైదరాబాద్‌కు చెందిన ఉమ్మనేని రాఘవరావు, కొలగని రామకోటేశ్వరరావు అనే వ్యక్తుల సహాయంతో సాఫ్ట్‌వేర్ డవలప్‌ను తయారు చేసి వెబ్ లింక్ 1)డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఎ న్ ఎ న్ వి ఇ ఎ న్ టి వి . సి వో ఎం, 2)డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎస్ఎస్‌వికేటీఆర్‌ఏడిఇఆర్ ఎస్.సివోఎం లతో లింక్‌ల ద్వారా మోసపూరితమైన మనీ సర్క్యులేషన్ స్కీమ్‌ను మొదలు పెట్టి జూన్ 2024 వరకు నిర్వహించారని పోలీసులు చెప్పారు. ఖమ్మం ఇతర జిల్లాల నుంచి సుమారు 823 మంది అమాయకులైన ప్రజల నుంచి దాదాపు రూ.9,57,90,308లను నగదును సేకరించి ఇందులో కొంత మొత్తాన్ని స్కీమ్ ప్రకారం కస్టమర్‌లకు చెల్లించి చివర్లో ఎక్కువ మొత్తంలో చేరిన ప్రజల నుండి డబ్బులు సేకరించడం, తిరిగి చెల్లించకుండా మోసం చేసారని వారు చెప్పారు. ఈ మోసగాళ్ళ భారిన పడి నష్టపోయిన చెన్నారం గ్రామంకు చెందిన మానుకొండ రామారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు ముగ్గురు ఘరానా మోసగాళ్ళ పైన పలు సెక్షన్‌లతో కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసి కోర్టుకు పంపనున్నట్లు నేలకొండపల్లి ఎస్సై తోట నాగరాజు తెలిపారు. మోసపూరిత మనీ సర్క్యులేషన్ స్కీమ్‌లను ప్రజలు నమ్మి మోసపోవద్దని ఆయన చెప్పారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

-మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి


నర్సంపేట,జూన్ 27, ప్రభాతవార్త



కార్యకర్తల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందస్తు చూపుతో కార్యకర్తల కుటుంబాల్లో ఏదైనా జరగరానిది జరిగితే వారి కుటుంబ సంక్షేమంపై ప్రభావం పడొద్దని, పార్టీలో సాధారణ సభ్యత్వం అయినా, క్రియాశీల సభ్యత్వమైన సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థిక భరోసాను కల్పించడం జరుగుతుందని అన్నారు. పార్టీపరంగా కార్యకర్తల సంక్షేమ విషయంలో సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి రూ. 2లక్షల ఇన్సూరెన్స్ చెల్లించడంలో బిఆర్ఎస్ పార్టీ భారతదేశంలోనే ముందు వరుసలో ఉందన్నారు. అందులో భాగంగా ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన నర్సంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన జినుకల నాగరాజు అదేవిధంగా దుగ్గొండి మండలం పోనకల్ గ్రామానికి చెందిన మైనాల బాబురావుల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ద్వారా మంజూరైన రూ.4 లక్షల (ఒక్కో కుటుంబానికి రూ.2లక్షల చొప్పున) చెక్కులను గురువారం వారికి నల్లబెల్లి మండలంలోని పార్టీ కార్యాలయంలో అందచేయడం జరిగిందన్నారు. ఎలాంటి పైరవి లేకుండా కేవలం సభ్యత్వం తీసుకున్నటువంటి, అన్ని కులాలకు చెందిన కార్యకర్తలకు లాభం పొందే విధంగా ఈ పథకాన్ని రూపకల్పిన చేయడం జరిగిందన్నారు. పార్టీ ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ వచ్చేనెల ఆగస్టు దరకు పొడిగింపు చేయడం జరిగిందన్నారు. చెక్కులను అందుకున్న లబ్దిదారులు గౌరవ కేసీఆర్‌కి, మాజీ ఎమ్మెల్యే పెద్దికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, సుకినే రాజేశ్వర్ రావు, ఎంపిటిసిలు జగన్, మాజీ సర్పంచ్‌లు కొడారి రవి, వెంకన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిళి, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు వంగేటి అశోక్, కొమాండ్ల గోపాల్ రెడ్డి, ఈర్ల నర్సింహ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆట పాటలతో చదువు ఆనందాల హరివిల్లు

నల్లబెల్లి, జూన్ 27, ప్రభాతవార్త



బాల్యదశ నుండి పిల్లలను ఆటపాటలతో చదివిస్తే వారి ఉజ్వల భవిష్యత్ ఆనందాల హరివిల్లుగా విరజిల్లుతుందని ఎంపిడివో నర్సింహమూర్తి పేర్కొన్నారు. స్థానిక ఎంపిడివో కార్యాలయంలో గురువారం అంగన్‌వాడి ఉపాధ్యాయురాళ్లకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిడివో మాట్లాడుతూ ప్రతి బాలబాలికలపై అంగన్వాడీ టీచర్లు ప్రత్యేక దృష్టి పెట్టి ఉచిత పాఠశాలకు సంబంధించిన విషయాలను అవగాహన కల్పించాలన్నారు. బాలబాలికలతో పాటు వారి తల్లిదండ్రులకు సైతం ఈ ఉచిత పాఠశాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండేవిధంగా అంగన్వాడీ టీచర్లు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో శ్రీదేవి, సూపర్‌వైజర్లు ఝాన్సీ రాణి, రమ పాల్గొని అంగన్వాడీ ఉపాధ్యాయురాళ్లకు మొదటి రోజు శిక్షణ ఇచ్చారు.

## నకిలీ ఎరువులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు

దుగ్గొండి, జూన్ 27, ప్రభాతవార్త



నకిలీ ఎరువులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నర్సంపేట ఏడిఏ నగేష్ అన్నారు. మండలంలోని వెంకటాపురం మహ్మదాపురం, లక్ష్మీపురం, మండల కేంద్రం గ్రామాల్లో గురువారం ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ముందుగా స్టాక్ రిజిస్టర్ రశీదు పుస్తకాలను, ఎరువుల పురుగు మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులను కొనుగోలు చేసే రైతులకు బిల్లులు తప్పకుండా ఇవ్వాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అధిక ధరలకు అమ్మితే లైసెన్స్‌లు రద్దు చేస్తామన్నారు. అనంతరం వానాకాలం సీజన్‌కు సంబంధించిన అంశాలపై సమావేశం జరిగింది. ప్రతి రైతు తమ సాగుభూమిలో పండిస్తున్న పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఏఈవోలు హనువంతు, విశ్వశాంతి, మధు, రాజేష్, సీఈవో బిక్షపతి, పాల్గొన్నారు.




## నీట్ పేపర్ లీకేజ్‌పై నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించాలి

నర్సంపేట,జూన్ 27, ప్రభాతవార్త



నీట్ పేపర్ లీకేజ్‌పై నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించాలని సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అన్నారు. గురువారం నర్సంపేటలోని సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్‌పై ప్రస్తుతం పార్లమెంట్లో చర్చ నిర్వహించి నీట్ అవకతవకలపై మోదీ సమాధానమివ్వాలని, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడినా పట్టించుకొని కేంద్రం నీట్ పేపర్ లీకేజ్‌కి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలన్నారు. మానిటరింగ్ చేయడంలో విఫలం చెందిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు, విద్యార్థులకు సంజాయిషీ చెప్పాలన్నారు. నీట్ నిర్వహణంలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యార్థులు కోరుతున్నట్లు నీట్ ఎగ్జాంను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలన్నారు. కోచింగ్ సెంటర్ల పేరుతో, కన్సల్టెన్సీల పేరుతో పెపర్ లీకేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అనుమతులు రద్దు చేయాలన్నారు. పేపర్ లీకేజ్‌కి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అధికార్లను సర్వీస్ నుండి రిమూవ్ చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నర్సంపేట డివిజన్ కార్యదర్శి గుర్రం అజయ్, రవి, ఏఐకెఎంఎస్ డివిజన్ అధ్యక్షులు గట్టి కృష్ణ, నాయకులు భోగి సారంగపాణి, పివైఎల్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటస్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

నెక్కొండ, జూన్ 27, ప్రభాతవార్త



మండలంలోని చెరువు ముందరితండా, కున్సోతు తండాలలో ఎక్సైజ్, పోలీసుల అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి పలువురిపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐలు నరేష్‌రెడ్డి, రమేష్, చందర్, నాగయ్యలు తెలిపారు. ఈ దాడుల్లో 36 లీటర్ల నాటు సారా, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా నాటుసారా తయారీ కొరకు నానబెట్టిన 1200 లీటర్ల చక్కెర పానకాన్ని ధ్వంసం చేయడం జరిగింది. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐలు నరేష్‌రెడ్డి, రమేష్, చందర్, నాగయ్య, నెక్కొండ ఎస్ఐ మహేందర్, ఎక్సైజ్ ఎస్ఐ శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నల్లబెల్లి, జూన్ 27, ప్రభాతవార్త

ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గురువారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన వీర్ల వైష్ణవి, భర్త వేదింపులు తాలలేక ఇటీవల ఆత్మహత్య చేసుకోవడంతో ఆ కుటుంబంతో పాటు మండల కేంద్రానికి చెందిన సలేంద్ర రామ్మూర్తి అనే వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించడంతో పాటు ఆ కుటుంబాలకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. అనంతరం నల్లబెల్లి మాజీ జడ్పిటిసి బానోతు హరినాథ్‌సింగ్ ఇటీవల అనారోగ్యంతో శస్త్ర చికిత్స చేయించుకొని మండలంలోని అరువయ్యపల్లి గ్రామానికి తిరిగి రావడంతో పరామర్శించడంతో పాటు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.




# పూర్వ విద్యార్థుల ఆశయంతో విద్య(ఆ)లయం నిర్మాణం

**-నిర్వహణలోపంతో విద్యార్థుల ఇక్కట్లు**

**-దుమ్ముగూడెం సీఎస్ఐ పాఠశాలలో విద్యార్థులకు కరువైన ప్రాథమిక సదుపాయాలు**

**-పూర్వ విద్యార్థుల ఆశయానికి నీళ్ళు చల్లే విధంగా నిర్వహణ లోపం**



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

తాము చిన్ననాడు చదువుకున్న ప్రాథమిక పాఠశాలను చూసి అక్కడ విద్యార్థుల దయనీయ పరిస్థితులను చూసి చలించిన కొంతమంది పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలను పునఃనిర్మించి పూర్వ వైభవం తీసుకురావాలనే కృతనిశ్చయంతో అడుగులు వేసి ఒక ఆశయంతో విద్యాలయాన్ని నిర్మించగా ఆ విద్యాలయం నిర్వహణ లోపం వలన అందులో చదువుతున్న విద్యార్థులు పలు ఇబ్బందులను ఎదుర్కొని పాఠశాలకు వెళ్ళకుండా మానేసి పరిస్థితులు నెలకొని ఉన్నాయి. వివరాలలోకి వెళితే .. దుమ్ముగూడెం గ్రామంలో సీఎస్ఐ ప్రాథమిక పాఠశాలకు ఎంతో ఘన చరిత్ర ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాల పూర్తిగా శిథిలావస్థమై అక్కడ చదువుతున్న విద్యార్థులు కనీస వసతి సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతుండడాన్ని, అక్కడ చదువుకున్న పూర్వ విద్యార్థులు గమనించారు. పాఠశాలకు ఎలాగైనా పూర్వ వైభవం తీసుకురావాలనే కృతనిశ్చయంతో అడుగులు ముందుకు వేశారు. పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు కొంతమంది కలిసి సుమారు రూ.10లక్షలు నిధులను సేకరించి సీఎస్ఐ ప్రాథమిక పాఠశాలకు నూతన భవనాన్ని నిర్మించారు. గత సంవత్సరం ఎంతో అట్టహాసంగా పాఠశాలను అనేకమంది గ్రామపెద్దలు, ప్రజాప్రతినిధులు అధికారుల సమక్షంలో ప్రారంభించారు. గ్రామంలో చదువుకుంటున్న చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పే దేవాలయాన్ని నిర్మించాలని ఎంతో సంతోషించారు. కానీ వారి ఆశయాలకు పాఠశాల యాజమాన్య నిర్వహణ లోపం వలన అక్కడ చదువుతున్న చిన్నారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలను పునఃనిర్మించి నూతన భవనానికి విద్యుత్ సౌకర్యం కల్పించిన పూర్వ విద్యార్థులు పాఠశాలను యాజమాన్యానికి అప్పగించారు. కానీ గత కొన్ని నెలలుగా పాఠశాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పాఠశాల గదుల్లో చిన్నారులు గాలి సౌకర్యం లేక మగ్గిపోతున్నారు. అలాగే మధ్యాహ్న భోజన సదుపాయానికి వంట షెడ్డును నిర్మిస్తామని కొందరు ప్రజాప్రతినిధులు పాఠశాల పునః ప్రారంభోత్సవ సభ ముఖంగా గ్రామస్తులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. కానీ ఇంత వరకు పాఠశాలకు ఎటువంటి వంట షెడ్డును నిర్మించలేదు. దీంతో వర్షానికి, ఎండకు పిల్లల మధ్యాహ్న భోజనానికి వండిపెట్టుటకు వంటలు చేసే వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షం వస్తే నానా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే పాఠశాలకు విద్యార్థుల కోసం టాయిలెట్లు నిర్మిస్తామని పలువురు హామీలు ఇచ్చినా ఇంత వరకు నెరవేర్చలేదు. పాఠశాల ప్రధానోపాధ్యాయుని బాధ్యతారాహిత్యం కూడా కనపడవస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే తమ పిల్లలను పాఠశాలకు పంపకుండా ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకుంటున్నామని తల్లిదండ్రులు ఆందోళణ చెందుతున్నారు. కనీసం త్రాగుటకు నీరు సౌకర్యం కూడా లేక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారు. పాఠశాల సమీపంలో ఉన్న ఇండ్ల వద్దకు వెళ్ళి మంచినీరు అడ్డుకుని తాగే పరిస్థితి నెలకొని ఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఎంతో మంచి ఆశయంతో పాఠశాలను భవనాన్ని పునఃనిర్మించిన పూర్వ విద్యార్థుల ఆశయాలకు పాఠశాల యాజమాన్య నీళ్ల చల్లే విధంగా ఉంది. ఇప్పటికైనా సీఎస్ఐ పాఠశాల యాజమాన్యం దుమ్ముగూడెం విద్యాశాఖ అధికారులు అయినా స్పందించి సీఎస్ఐ పాఠశాలలో నెలకొని ఉన్నా ప్రాథమిక సమస్యలు తీర్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## కల్పవృక్ష నారసింహుని సేవలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలంలో కొలువైన కోరిన కోరికలు తీర్చే కల్పవృక్ష నారసింహా సాలగ్రామమూర్తిని గురువారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ముందు మల్లన్న విజయం సాధించాలని వారి అనుచరులు కల్పవృక్ష నారసింహునికి ముడుపులు కట్టడం జరిగింది. ఎమ్మెల్సీగా గెలిచిన తరువాత గురువారం భద్రాచలం వచ్చిన మల్లన్న శ్రీకల్పవృక్షనారసింహుని దర్శించి ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ .. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ బాగుండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి మంచి పంటలు పండాలని విద్య, వైద్యం, వ్యవసాయ వ్యాపార రంగాలలో రాష్ట్రం ముందుకు సాగాలని స్వామి వారికి ముడుపు కట్టాలని అన్నారు. మల్లన్నతో పాటు వారి అనుచరులు సైతం స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

## పొదెం వీరయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::*



టీపీసీసీ సీనియర్ ప్రధాన కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యను గురువారం నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పొదెం వీరయ్య క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీగా మొదటి సారి భద్రాచలం విచ్చేసిన విచ్చేసిన తీన్మార్ మల్లన్న భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనం అనంతరం పొదెం వీరయ్యను కలుసుకున్నారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మల్లన్నను శాలువాతో సత్కరించి భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి మెమోంటోను బహూకరించారు.

## శ్రీదత్తశేషసాయిబాబా వారి మందిరంలో ప్రత్యేక పూజలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న శ్రీదత్తశేషసాయిబాబా వారి మందిరంలో గురువారం బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో బాబా వారికి పూజా కార్యక్రమాలు మొదలయ్యాయి. బాబా వారికి కాగడ హారతి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు బాబా వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు వీ.టీ.వీ.రమణారావు, కెల్లా శేఖర్, కెల్లా ప్రకాష్, బైరెడ్డి జయవెంకటరమణ, శ్రీరాములు, వేణు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ సంకల్పం నెరవేరింది

**-మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మహాసంకల్పం నెరవేరిందని సీతారామప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కరువును శాశ్వతంగా పారద్రోళేలా నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందేలా కేసీఆర్ చేసిన కృషి హర్షణీయమని దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు లంక శివ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టు పనులు శరవేగంగా కేసీఆర్ ప్రభుత్వంలో నిర్మించి పటిష్ట ప్రణాళికతో పనులు పూర్తి అయ్యేలా అమలు చేశారని ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతుల జీవితాల్లో వెలుగు చూసేందుకు కేసీఆర్ తలపెట్టిన సీతారామ ప్రాజెక్టు కల నెరవేరిందని ఆయన అన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ట్రయల్ రన్ నిర్వహించి జల విజయంలో భాగస్వాములైన నీటిపారుదల అధికారులకు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో జెర్సీ ఆవుల మృతి

**-రైతుకు రూ.5లక్షల భారీ నష్టం**

*మల్హర్‌రావు, జూన్ 27, ప్రభాతవార్త*

మండలంలోని ఎడ్లపల్లి గ్రామ శివారులో మేత కోసం పంట పొలాల్లోకి వెళ్లిన కొండంపేట గ్రామానికి చెందిన తెప్పల మధుసూదన్‌కి చెందిన నాలుగు జెర్సీ ఆవులు, ఒక ఎద్దు పంట పొలాల్లో మేత మేస్తుండగా విద్యుత్ తీగలు తెగి పశువులపై పడిపోవడంతో అవి అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన పశువుల విలువ సుమారు రూ.5లక్షల వరకు ఉంటుందని, భారీగా నష్టపోయిన తమను ప్రభుత్వమే ఆదుకోవాలని తెప్పల మధుసూదన్ కోరాడు. సంఘటన స్థలాన్ని ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి నష్టపరిహారం వచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.

## మనోహరంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# విద్యారంగాన్ని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలి





## ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

మధిరరూరల్, జూన్ 27, ప్రభాతవార్త: ప్రభుత్వం విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి అంతరాలు లేని విద్యను అందరికి అందించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. టీఎస్ యూటీఎఫ్ మధిర డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాయపట్నం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కస్తూరిబాయి ఉద్యోగవిరమణ సభ జిల్లా కార్యదర్శి నాగూర్‌వలి అధ్యక్షతన గురువారం స్థానిక రెడ్డి గార్డెన్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన నర్సిరెడ్డి మాట్లాడుతూ కస్తూరిబాయి సేవలను కొనియాడారు. చదువు ద్వారా సమాజంలో మార్పు వస్తుందని, అంతరాలు తొలగిపోతాయని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని సూచించారు. విద్యర్యాంకుల కోసం కాదని మంచి సమాజాన్ని నిర్మించడానికి అని పేర్కొన్నారు. అందరూ ఒక దగ్గర చదువుకోవాలని, చదువులో అంతరాలు పోవాలని ఆకాంక్షించారు. కస్తూరిబాయి 35సంవత్సరాలపాటు అనేకవందలమంది విద్యార్థులను తీర్చిదిద్దారని వీరిని స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ బడుల్లో కేజీ తరగతులు ప్రారంభించాలని, మిగిలిన ఖాళీలకు పదోన్నతులు నిర్వహించాలని, పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు. అనంతరం కస్తూరిబాయిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గాభవాని, జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, వల్లంకొండ రాంబాబు, ఆంజనేయులు, వీరబాబు, నాగేశ్వరరావు, మీరాఖాన్, సాంబయ్య, రమాదేవి, అరుణ, ఎంఈవో వై.ప్రభాకర్, వినోదరావు, వీరయ్య, నాగరాజు, కోటేశ్వరరావు, ప్రీతం, రామకృష్ణ, పొన్నం వెంకటేశ్వరరావు, శీలం నర్సింహారావు పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానం రద్దు చేయాలి


## -ప్రతి పాఠశాలకు స్కావెంజర్ నియమించాలి-ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి- ఎమ్మెల్సీ నర్సిరెడ్డి



బోనకల్, జూన్ 27, ప్రభాతవార్త

బోనకల్ మండలంలోని జానకిపురం, రావినూతల, బోనకల్ ఉన్నత పాఠశాలలను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గురువారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస్ విధానం రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి పాఠశాలకు స్కావెంజర్‌ని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రమోషన్ల అనంతరం ఖాళీ పోస్టులకు కౌన్సిలింగ్ నిర్వహించి భర్తీ చేయాలని కోరారు. విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఇంగ్లీషు మీడియం విద్యా విధానం ద్వారా ఇంగ్లీషులో సంపూర్ణంగా మాట్లాడే విధంగా కృషి చేయాలని, ఆ దిశగా అడుగులు వేయాలని, విద్యార్థుల్లో చైతన్యం కలిగించారు. ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి ఉపాధ్యాయులతో పాటు సమాజం కూడా బాధ్యత వహించాలని, ఆ దిశగా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని తెలిపారు. పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదేవిధంగా ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కెజిబివి ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ డిఏలను విడుదల చేయాలని, పాఠశాలలో ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గాభవాని, జిల్లా నాయకులు రమాదేవి, జిల్లా కోశాధికారి వల్లకొండ రాంబాబు, జిల్లా నాయకులు సదాబాబు, కాప్రా జిల్లా నాయకులు ఎన్.వీరబాబు, మండల అధ్యక్షులు బి.ప్రీతం, మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ, బిసి వెల్ఫేర్ రాష్ట్ర నాయకులు లెవిన్‌స్టన్, శివకృష్ణ, మండల ఉపాధ్యక్షులు పి.గోపాలరావు, మండల కమిటీ సభ్యులు పి.నర్సింహారావు, టి.లక్ష్మి, టిఎస్ యుటిఎఫ్ నాయకులు రామారావు, జి.శ్రీనివాసరావు, నాగేందర్, మురళీ, నాగమహేష్ శ్రీనివాసరావు, కె.లక్ష్మణ్‌రావు, నర్సింహారావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాయిని ని కలిసిన కేయూ కాంట్రాక్టు అధ్యాపకులు



ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 27 ప్రభాతవార్త : కేయూలో పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్‌కి తక్షణమే స్కేల్‌ను అమలు చేస్తూ రెగ్యులర్ చేయాలని కోరుతూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని కేయూ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొ.జేఏసీ నేతలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కలిసారు. శుక్రవారం వరంగల్ పర్యటనకు విచ్చేస్తున్న సీఎం దృష్టికి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలను తీసుకపోవాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేశారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం యూనివర్శిటీలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, డిగ్రీ, జూనియర్ కళాశాల అధ్యాపకులను రెగ్యులర్‌చేసి వివిధ రాష్ట్రాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ అన్ని విద్యార్హతలు కలిగి విద్యాబోధన చేస్తున్నారని, కనీసం వారికి పేస్కేల్‌ను కూడా అమలు చేయడం లేదని, ఇప్పటికైనా సీఎం ఈవిషయంపై దృష్టిపెట్టి సమస్యను పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే బాధ్యత తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. కేయూసీటీఏ జాక్ నాయకులు డా.పి.కర్ణాకర్‌రావు, డా.ప్రవీణ్, డా.చిర్రరాజు, డా.ఓ.రవీందర్, డా.ఫిరోజ్‌పాషా, డా.జితేందర్, సాదురాజేష్ పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి



మధిరరూరల్, జూన్ 27, ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నిలకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమాయత్తం కావాలని బీజేపీ విశేష్ సంపార్కు అవనీకాంత్ పాండే సూచించారు. గురువారం మధిరలోని బీజేపీ కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండల పార్టీల అధ్యక్షులతో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల్లో రాష్ట్రంలోని అన్ని పంచాయతీల్లో బీజేపీ అభ్యర్థులను పోటీ చేయటం జరుగుతుందని పేర్కొన్నారు. బీజేపీ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. అనంతరం అవనీకాంత్ పాండేను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, నాయకులు పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్‌రెడ్డి, నూతక్కి నర్సింహారావు, వీరపనేని అప్పారావు, అలిక శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ప్రకాశరావు జీవితాన్ని నేటియువత అనుసరించాలి



బోనకల్, జూన్ 27, ప్రభాతవార్త

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడి తన సర్వస్వాన్ని పేదల కోసం అంకితం చేసిన అమరజీవి తూము ప్రకాశరావు జీవితాన్ని నేటి యువత అధ్యయనం చేసి అనుసరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు పిలుపునిచ్చారు. కలకోట రాయన్నపేట గ్రామాల్లో సిపిఐ సీనియర్ నాయకులు అమరజీవి తూము ప్రకాశరావు 41వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తొలుత రాయన్నపేటలోని తూము ప్రకాశరావు భవన్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం కలకోటలో ఆయన స్థూపం వద్ద నివాళ్లర్పించారు. 1987లో మృతి చెందిన తూము ప్రకాశరావు సహచరుడు కలకోట మాజీ సర్పంచ్ వెంగళరాములు స్థూపానికి నివాళ్లర్పించారు. అనంతరం రామాంజనేయులు ప్రసంగించారు. తూము ప్రకాశరావు చేసిన పోరాటాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశరావు సతీమణి మాజీ సర్పంచ్ సుశీలమ్మ, బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బత్తినేని నాగప్రసాదరావు, సభ్యులు నీరజ, సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, మండల కార్యవర్గ సభ్యులు బొమ్మినేని హనుమంతరావు, యంగల ఎల్లేష్, ఏలూరు పూర్ణచందర్ రావు, మరీదు ఈశ్వరమ్మ, తోటపల్లి ఆనందరావు, వల్లబైన వీరభద్రం, మాతంగి శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్ నాయకులు యంగల ఉజ్వల్ చరణ్, పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ప్రభుత్వ ఉపాధ్యాయుడు

**-విద్యార్థుల పట్ల అనుచిత వ్యాఖ్యలు**
**-నిత్యం ఇదే తంతు, తరగతి గదిలో తాలం వేసి బందించిన వైనం**
**-ఇల్లెందుల పాడు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడి సుధాకర్ నిర్వాకం**
**-ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్న కాంప్లెక్స్ హెచ్ఎం**

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పట్టణంలోని ఇల్లెందులపాడు ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు నిత్యం మద్యం సేవించి పాఠశాలకు హాజరవుతున్నారని తల్లిదండ్రుల పేర్కొనడం గమనార్హం. తమ పిల్లలు ఉపాధ్యాయుడు నిత్యం మద్యం సేవించి వస్తున్నాడని ఫిర్యాదు చేస్తున్నప్పటికీ తాము ఉపాధ్యాయుడి ప్రవర్తన మార్చుకుంటారని పిల్లలకే నచ్చజెప్పేవాళ్లమని తల్లిదండ్రులు పేర్కొన్నారు. కానీ గురువారం సైతం మద్యం మత్తులోనే పాఠశాలకు వచ్చిన సదరు ఉపాధ్యాయుడు విద్యార్థినిలను దుర్భాషలాడుతూ ఇష్టానుసారంగా వ్యవహరించాడు. ఇదేంటని ప్రశ్నించిన ఆయాను సైతం బూతులు తిట్టడంతో ఆయా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులందరూ కలసి పాఠశాల తరగతిగదిలోనే ఉపాధ్యాయుడిని బందించి తాళం వేయడం జరిగింది. గత కొంత కాలంగా ఉపాధ్యాయుడు నిత్యం మద్యం సేవించి పాఠశాలకు వస్తున్నాడని పలు మార్లు తమ దృష్టికి వచ్చినప్పటికీ ఉపాధ్యాయుడిని





హెచ్చరించినా తన వైఖరిని మార్చుకోక పోగా విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు మద్యం మత్తులో తూగుతూ ఆడపల్లిలని చూడకుండా బూతులు తిట్టడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి ఉపాధ్యాయుల పట్ల ఉన్నతాధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మద్యం మత్తులో తమ పిల్లలను ఏమైనా చేస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. వెంటనే ఉపాధ్యాయుడిని మార్చాలని డిమాండ్ చేశారు. వెంటనే సమాచారం అందుకున్న కాంప్లెక్స్ హెచ్ఎం పాఠశాలకు చేరుకుని విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడారు. తల్లిదండ్రులు లిఖిత పూర్వకంగా రాసివ్వాలని తెలపడంతో ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తెసుకెళ్తానని ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఏది ఏమైనా చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాల్సిన ఉపాధ్యాయుడు ఇలా మద్యం సేవించి పాఠశాలకు రావడం విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే అవకాశం లేకపోలేదు. ఇప్పటికే రాష్ట్రంలో పలుచోట్ల విద్యార్థినుల పట్ల లైంగిక వేధింపులు, విధుల పట్ల అశ్రద్ధ పేరుతో నిత్యం వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రభుత్వ విద్యపై ఏ తరహా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందో లేక గాలికొదిలేస్తుందో వేచి చూడాలి మరి.

..............................................




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## కార్మికుల సమస్యలపై అధికారుల నిర్లక్ష్యంపై నిరసన



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పురపాలకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమస్యలను వెంటనే పరిష్కరించాలని నిరసన చేపట్టారు. గురువారం ఇఫ్టూ, సిఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం పురపాలక కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద భైఠాయించి అధికారుల వైఖరికి నిరసనగా నినాదాలు చేపట్టారు. తమకు చెల్లించాల్సిన బకాయి వేతనాలను వెంటన చెల్లించాలని, పెండింగ్ ఏరియర్స్‌ను, పీఎఫ్‌ను చెల్లించాలని, మేడే కానుకను వెంటనే ఇవ్వాలని నినాదాలు చేపడుతూ నాయకులు, కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సంవత్సరం కాలం నుంచి తమ సమస్యలను పరిష్కరించాలని పలు



దఫాలుగా వినతులను, నిరసన కార్యక్రమాలను చేపడుతున్నా అధికారులు హామీలతో కాలం వెల్లబుచ్చుతున్నారే తప్ప సమస్యల పరిష్కారానికి మాత్రం ముందుకు రాకోవడం కార్మికుల పట్ల వారికున్న తీరు అర్థమవుతుందని అన్నారు. ఇటీవల కాలంలో తమ సమస్యలను పరిష్కరించాలని ప్రస్తుత కమిషనర్‌ను వేడుకుంటే ఈ నెల 25వ తేదీలోపు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని ఇచ్చిన హామీ నెరవేర్చకపోగా కమిషనర్ అందుబాటులో ఉండటం లేదని పేర్కొన్నారు. ఫోన్‌లోసైతం అందుబాటులోకి రావడం లేదని వాపోయారు. వేతనాలు ఇవ్వకపోవడం వల్ల పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో తమ పిల్లలకు పుస్తకాలను కొనివ్వలేకపోతున్నామని, పూటగడిచేందుకు కష్టంగా మారిందని అన్నారు. ఒక వైపు రెండు పూటలా తమతో పనిచేయించుకుంటున్న అధికారులు తమకు చెల్లించాల్సిన వేతనాలను, ఏరియర్స్, పీఎఫ్, మేడే కానులను చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కమిషనర్ వచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో తమ ఆందోళన, నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ నాయకులు యాకూబ్ షావళి, సిఐటీయూ నాయకులు తాళ్లూరి కృష్ణ, కార్మికులు పాల్గొన్నారు.

---

## జేకే ఉపరితలగని పనిప్రదేశాలను పరిశీలించిన డైరెక్టర్



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే ఉపరితలగని పని ప్రదేశాలను సంస్థ డైరెక్టర్ (పిపి) జి.వెంకటేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. గురువారం ఇల్లెందు ఏరియాలో పర్యటించిన ఆయన పని ప్రదేశాలను, పనితీరును, రోజువారి ఉత్పత్తి, రవాణా తదితర అంశాలను ఏరియా జీఎం జాన్ ఆనంద్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్(పిపి) జి.వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్మికుడు, ఉద్యోగి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచేలా విధులు నిర్వహించాలని అన్నారు. వర్షా కాలం నేపథ్యంలో ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా ముందస్తు జాగ్రత్తలను తీసుకోవాలని అధికారులకు సూచించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యంగా అధికారులు, కార్మికులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పీవో బొల్లం వెంకటేశ్వర్లు, మేనేజర్ పూర్ణచందర్, పి.ఈ చిన్నయ్య, సేఫ్టీ అధికారి శివప్రససాద్, బ్లాస్టింగ్ అధికారి నాగరమేశ్; సర్వే అధికారులు శ్రీనివాస్,నాగేశ్వర్‌రావు, సెక్యూరిటీ అధికారి మహేశ్ పాల్గొన్నారు.

## జడ్చర్ల ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలకు నిరసన

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఎంఆర్ఐ వెంకట్‌రెడ్డిపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలంగాణ రెవెన్యూ నాన్‌గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ం తెలంగాణ రెవెన్యూ నాన్‌గెజిటెడ్ అసోసియేషన్ బచ్చన్నపేట రెవెన్యూ ఉద్యోగులు తహసీల్దార్ విశాలాక్షికి వినతిపత్రం అందించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాలనగర్ మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న వెంకట్‌రెడ్డిని ఈనెల 23న ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపే చేసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు ఇచ్చిసస్పెండ్ చేయించడం అధికారిని ఇబ్బందులకు గురిచేయడంపట్ల తెలంగాణ రెవెన్యూ నాన్‌గెజిటెడ్ అసోసియేషన్ ఉద్యోగులం తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నూతనగని సీఏ స్థలాన్ని పరిశీలించిన అటవీ అధికారులు



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ఇల్లెందు ఏరియాలోని జేకే 2 ఏరియాలోని మూసివేయబడిన స్థలాన్ని ఖమ్మం జిల్లా అటవీ శాఖ అధికారులు మంజుల ఎఫ్‌డివో హరిప్రసాద్, విఆర్‌వో అయిషా ఏరియా ఎస్వోటూ జీఎం మల్లారపు మల్లయ్య పరిశీలించారు. ఈ మేరకు గురువారం వారు నూతన ఉపరితలగనికి సంబందించిన సీఏ స్థలాన్ని అటవీ అధికారులకు అప్పగించే కార్యక్రమంలో బాగంగా స్థలాన్ని పరిశీలించారు. స్థలంనకు సంబందించిన పూర్తి వివరాలను అటవీశాఖ అధికారులు పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ మంగీలాల్, ఫారెస్టు అధికారులు పాల్గొన్నారు.

## సిఎంపీఎఫ్ పాస్‌పుస్తకాల అందజేత

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

సింగరేణి ఇల్లెందు ఏరియాలో విధులు నిర్వహిస్తున్న ఒప్పంద కార్మికుల సీఎంపీఎఫ్ పాసుపుస్తకాలను ఏరియా జీఎం జాన్ ఆనంద్ కార్మికులకు అందజేశారు. గురువారం స్థానిక జీఎం కార్యాలయం ఆవరణలో కార్మికులకు పాస్‌పుస్తకాలను అందజేస్తూ ఆయన మాట్లాడారు. 2021వ సంవత్సరం వరకు జమ అయిన డబ్బులకు సంబందించిన మొత్తం సిఎంపీఎఫ్ సాసుపుస్తకాలను ఇచ్చినట్లు తెలిపారు. కార్మికులందరూ పీఎఫ్ కట్ అయ్యేవిధంగా విధిగా చెక్‌చేసుకోవాలని తెలిపారు. సీఎంపీఎఫ్ వల్ల కార్మికులకు వచ్చే బెన్‌ఫిట్స్‌ను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూఈ జీఎం మల్లారపు మల్లయ్య, ఏజీఎం నరసింహారాజు, డీజీఎం పర్సనల్ మోహన్‌రావు, డీజీఎం సివిల్ రవికుమార్, యూనియన్ నాయకులు లచ్చిరాం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# సికిల్‌సెల్ అనీమియా పై అవగాహన

దమ్మపేట రూరల్ ,జూన్ 27 (ప్రభాతవార్త)

: భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో సికిల్‌సెల్ అనీమియా (రక్తహీనత) నిర్మూలనపై అవగాహన ర్యాలీ ని గురువారం స్థానిక పట్టణ కేంద్రంలో పిహెచ్‌సి వైద్యులు మణిదీప్ అధ్యక్షతన నిర్వహించారు. పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన ఈ అవగాహనా కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూప్ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ముఖ్యంగా ఈ వ్యాధి మహిళల్లోనే ఎక్కువగా వ్యాప్తి చెందుతుందన్నారు.జూన్ 19 నుండి జూలై3 వతేదీ వరకు అవగాహనా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. 0నుండి 40 సంవత్సరాల వరకు ఉన్న మహిళలకు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ, విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన శిబిరాల వద్ద సికిల్‌సెల్ సంబంధిత వ్యాధి నిర్ధారణ పరిక్షలు జరుపుతున్నామని గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్కరికి తెలియజేయాలని గ్రూప్ సభ్యులను కోరారు. జిల్లా వైద్యశాఖాధికారి మరియు జిల్లా కల్కర్ ఆదేశానుసారం ఏప తేదీలలో ఏప శాఖల వారితో, అనుబంధ సంఘాల వారితో అవగాహనా సదస్సులు నిర్వహించాలో సూచిస్తున్నారని తెలిపారు.దానిలో భాగంగానే గ్రామసమాఖ్యల తో నేడు అవగాహనా కార్యక్రమం ఏర్పాటు



చేయనైనదని అన్నారు. సికిల్‌సెల్ వ్యాధి అనేది వంశపారం పర్యంగా రావచ్చునని, లేదా తీసుకునే ఆహార లోపం వలన కూడా ముఖ్యంగా మహిళలకు సంక్రమించవచ్చునని పేర్కొన్నారు. వ్యాధి సోకిన తర్వాత కంటే ముందస్తుగానే గుర్తించి అందుకు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఒక వేళ గమనించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం అనారోగ్యంతో పాటుగా చివరికి ప్రాణాంతకంగా మారే అవకాశం ఉన్నట్లు సూచించారు. ప్రతి ఒక్కరూ ఈ వ్యాధిపై అవగాహన పెంచుకొని తగు జాగ్రత్తలు పాటించాలని, అదేవిధంగా తమకు తెలిసిన ప్రతి వారికి ఈ వ్యాధిగురించి ,దాని వలన వచ్చే పెనుప్రమాదాల గురించి తెలియజేయాలని కోరారు. మానవ రక్త కణాలలో రక్తకణాలు గుండ్రంగా ఉన్నంత సేపు ఇబ్బందులు తలెత్తవని, అవి ఎప్పుడైతే అర్ధచంద్రాకారంలోకి మారుతాయో వాటినే సికిల్‌సెల్స్ అంటారని పేర్కొన్నారు. మనిషి రక్తంలో వీటి శాతం అధికంగా పెరిగినప్పుడు సికిల్‌సెల్ వ్యాధి వలన రక్తహీనత ఏర్పడుతుందన్నారు. దాని వలన రోజంతా నీరసంగాను, ఆహారం తీసుకోవాలనిపించక పోవడం వంటి అవలక్షణాలు కనిపిస్తాయన్నారు. ఎవరైతే వ్యాధుల భారిన పడతారో వారిలో ముఖ్యంగా రక్తంలో వచ్చే మార్పులే 50శాతం కారణమని, రక్తం సమృద్ధిగా ఉంటే ఏ వ్యాధినైనా శరీరంలోకి రాకుండా రక్తకణాలు అడ్డుకుంటాయన్నారు. వర్షాకాలం సమయంలో తగిన ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తూ జనులందరూ ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ఎప్పుడు అవసరమైనా ఆరోగ్య కేంద్రంలో తగిన పరిక్షలు చేసేందుకు సిబ్బంది అందుబాటులోనే ఉంటారని అన్నారు. కార్యక్రమంలో ఐకెపి పివో నాగేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్,సిసి వెంకటేశ్వరరావు,విఓఏ లు వెంకటలక్ష్మీ, జ్యోతి,పుణ్యావతి,శ్రీదేవి,మాధవి,రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలి



ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 27 (ప్రభాతవార్త :

రాష్ట్ర వ్యాప్తంగా 12విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులు అందర్ని రెగ్యులరైజ్ చేసేవిధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకపోవాలని చెప్పి గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్.నాగరాజును తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. అంతకుముందుగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్డీప్రసాద్, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ శ్రీధర్‌రావు, డాక్టర్ సాయిచరణ్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ చీకటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ గౌతమికి డాక్టరేట్

చెన్నారావుపేట, జూన్ 27, (ప్రభాతవార్త

జయ ముఖి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ అటానమస్ కాలేజ్ నర్సంపేట జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్ శిరంశెట్టి గౌతమి మంగళవారం డాక్టరేట్ అందు కున్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఇంప్రూవ్ బీఈఆర్‌టీ అల్గోరిథం ఫర్ సెంటిమెంట్ అనాలిసిస్ అంశంపై ఆమె సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ వచించదని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ వి.జానకి గౌతమిని అభినందించారు. వాసవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీర్ విభాగానికి చెందిన ప్రొఫేసర్ నాగరత్న పి హెగ్డే పర్యవేక్షణలో పిహెచ్‌డి పూర్తి చేశారని కళాశాల యాజమాన్యం డాక్టరేట్ పొందిన గౌతమిని అభినందించారు.

## సీతారామ ట్రయల్ రన్ ప్రారంభించిన తుమ్మల

దమ్మపేట, జూన్ 27 (ప్రభాతవార్త:



లక్షన్నర ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే లక్ష్యంతో నిర్మించబడిన సీతారామ ప్రాజెక్టు పంప్ హౌజ్ ట్రయల్ రన్‌ను గురువారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ క్రమంలో తుమ్మల నాగేశ్వరరావు పంప్‌హౌజ్‌ను పరిశీలించారు. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి జలాలతో సస్య శ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టులో కీలకఘట్టం ఈ వానాకాలంలోనే వైరా లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు వైరా రిజర్వాయర్‌కు పారేలా యుద్ధ ప్రాతిపదికన పనులు సాగుతున్నాయని అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రగల్భాలు పలకడం హాస్యాస్పదం

దమ్మపేట, జూన్ 27 (ప్రభాతవార్త:



మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నేను చేసిందే అభివృద్ధి అంటూ ప్రగల్భాలు పలకడం హాస్యాస్పదంగా ఉందని దమ్మపేట మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఏసుమణి పేర్కొన్నారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ మండలంలోని రాచూరుపల్లి పంచాయతీ లచ్చాపురం గ్రామంలో రోడ్ల పరిస్థితి గురించి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్ళినా పట్టించుకోలేదని అన్నారు. ఈ క్రమంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా లచ్చాపురం గ్రామం వచ్చినప్పుడు ప్రజలు మెచ్చాను నిలదీయగా ఆయన దొంగచాటుగా పారిపోయాని గుర్తుచేశారు. ఈరోజు ఏదో ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. నేటికి లచ్చాపురం వచ్చి రోడ్లను పరిశీలించవచ్చని మీరు చేసిన అభివృద్ధి ఏమిటో తెలుస్తోందని అన్నారు. కార్లు పెట్టి నియోజకవర్గం తిప్పడం కాదు మేము ఐదు కారు పెడతాం మీరు చేయని పట్టించుకోని పనులు ఎన్ని ఉన్నాయో ప్రజలకు మీడియా సమక్షంలో తెలుపుతామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రోడ్లను మంజూరి చేయించి ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ త్వరితగతిన పనులు చేపిస్తున్న విధానాన్ని ప్రజలు చూస్తున్నారని తెలిపారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## గోర్ బంజారాకు తరలిరండి



అన్నపురెడ్డిపల్లి, జూన్ 27, ప్రభాతవార్త

గిరిజన లంబాడాల హక్కులకోసం జూలై 1 న హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేయనున్నగోర్ బంజారాల జాతీయ సమ్మేళనం, లంబాడీ హక్కుల పోరాట సమితి 28 వ ఆవిర్భావ వేడుకలకు మండలంనుండి అధిక సంఖ్యలో లంబాడీలు తరలి రావాలని లంబాడీ హక్కుల పోరాట సమితి కో కన్వీనర్, న్యాయవాదిరమేష్ నాయక్ పిలుపు నిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని ముఖ్యనాయకుల సమావేశంలో పాల్గొన్న ఆయన ఛలో హైదరాబాద్ గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధనకు ఢిల్లీ కేంద్రంగా ఉద్యమాలు చేపట్టనున్నామని, ముఖ్యంగా 500 జనాభా కలిగిన తండాలనుప్రత్యేక పంచాయితీలుగా ఏర్పాటు చేయటం, దేశవ్యాప్తంగా ఉన్న 18 కోట్ల మంది బంజారాలు మాట్లాడేగోర్ బోలీని ( లంబాడీ భాష ) ను 8 షెడ్యూల్లో చేర్చటం, తండాలలో మౌళిక సదుపాయాలు పెంచటం,జివో నెం 3 ని పునరుద్దరించి 100 శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజనులకే కేటాయించటం వంటి పలు డిమాండ్లపైచర్చించ నున్నామన్నారు. ఈ సమ్మేళనానికి అతిథులుగా అన్ని పార్టీల అగ్ర నేతలు హాజరు కానున్నారని,బంజారా సమాజమంతా తరలివచ్చి ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా నాయకులు చెన్నారావు, ఎల్ఎస్ఓ జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్, భాస్కర్,రాంచంద్, నాగేశ్వరరావు, కమలాభాయి, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.


## విద్యుత్ లైన్ల మార్పిడికి అవకాశం కల్పించండి
### భట్టికి పామాయిల్ రైతుల వినతి



దమ్మపేట,ఏజెన్సీ,జూన్,27,(ప్రభాతవార్త ;

పామాయిల్ తోట మధ్యనుండి ఉన్న విద్యుత్ లైన్లను రైతుల సొంత ఖర్చులతో మార్పులు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని గురువారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పర్యటనకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో పామాయిల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పామాయిల్ సొసైటి అడ్వైజర్ కమిటి సభ్యులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ పామాయిల్ రైతులతో కలిసి వినతి పత్రం ఇచ్చారు.పామాయిల్ తోట మధ్యలో విద్యుత్ లైన్లు ఉండటం వలన కొంత మేర పంటనష్టం,విద్యుత్ అంతరాయం,విద్యుత్ ఘాతంతో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని ఉప ముఖ్యమంత్రి కి పామాయిల్ రైతులు వివరించారు.ఎటువంటి షిఫ్ట్ చార్జిలు విద్యుత్ శాఖ వసూలు చేయకుండా రైతు సొంత ఖర్చులతో విద్యుత్ లైను మార్పిడికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తిచేశారు.రైతులు సొంత ఖర్చులతో విద్యుత్ లైన్లు మార్చుకునేందుకు కృషి చేస్తానని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో బండి భాస్కర్,దొడ్డ ప్రసాద్,కె.వి.సత్యనారాయణ తదితర రైతులు పాల్గొన్నారు.

# ఆదుకుంటాం.. అండగా ఉంటాం



**- గత ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేరుస్తాం**

**- పద్మశ్రీ సకిని రామచంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27 :**
పద్మశ్రీ సకిని రామచంద్రయ్య కుటుంబాన్ని అన్నిరకాలుగా ఆదుకుంటామని, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలంలోని బావికూనవరం గ్రామంలోని పద్మశ్రీ సకిని రామచంద్రయ్య ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆనాటి ప్రభుత్వం పద్మశ్రీ రామచంద్రయ్యకు రాష్ట్ర ప్రభుత్వం పక్షాన ఆదుకుంటామని ప్రకటించారని అన్నారు. ఆ ప్రకటించిన ప్రకటనలు, జీవోలు కాగితాలకు పరిమితం అయ్యాయన్నారు. ఆనాటి ప్రభుత్వం మాటలకు పరిమితమయ్యింది తప్ప చేతల్లో లేదన్నారు. ఇంటి స్థలం, రూ.కోటి ఆర్థిక సహాయం చేస్తామని ప్రకటించారని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడానని, జిల్లా అధికారులకు ఆదేశాలివ్వడం జరిగిందని, ఆనాటి ప్రభుత్వం చేసిన వాగ్దానాలను ఈనాటి ప్రజా ప్రభుత్వం అమలుచేస్తుందన్నారు. జిల్లా కేంద్రంలో 462 గజాల భూమి ఇస్తామని, దాక్యుమెంట్ కూడా రెడీ ఉందని అన్నారు. దశదిన కర్మలు అయిన వెంటనే వారి సతీమణికి అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, రాందాస్‌నాయక్, కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య, జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, విజయాబాయ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**పద్మశ్రీ సకిని రామచంద్రయ్యకు నివాళులర్పించిన మంత్రి సీతక్క**



మణుగూరు మండలం బావికూనవరం గ్రామానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందడంతో గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దనసరి సీతక్క వారి కుటుంబసభ్యులను పరామర్శించి, పద్మశ్రీ సకిని రామచంద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## గురుపౌర్ణమి ఉత్సవాల బ్రోచర్ విడుదల

**ఖమ్మం కల్చరల్, జూన్ 27, ప్రభాతవార్త:**
నగరంలోని గాంధీచౌక్‌లోని వరప్రదాత షిరిడి సాయి మందిరంలో జూలై 11 నుండి 21వరకు గురుపౌర్ణమి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని గురువారం బ్రోచర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ డాక్టర్ వేములపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఆరోపెల్లి నిరంజన్, కోశాధికారి కురువల్ల వెంకట జగన్ మోహన్‌రావు, ప్రసాద్, సూర్యనారాయణ, కుసుమ శ్రీనివాస్, బుడిగం రమేష్, శ్రీను, ఇంద్రగంటి కిరణ్ అయ్యగారు పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం

**ఖమ్మం ప్రభాతవార్త:**



జిల్లాలో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేసినట్లు అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ధరణి దరఖాస్తుల పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తుల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ప్రతిరోజు పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి రోజువారి లక్ష్యం ఏర్పరచుకొని, తదనుగుణంగా కార్యచరణ చేస్తున్నట్లు తెలిపారు. తహశీల్దార్లు, ఆర్డీవోలు, తమ తమ లాగిన్‌లో ఉన్న ఫైళ్ల పరిశీలన త్వరితగతిన పూర్తికి ఆదేశాలు ఇచ్చి, రోజువారి పరిష్కార పర్యవేక్షణ చేస్తున్నట్లు ఆయన అన్నారు. తహశీల్దార్ల పరిశీలన తర్వాత ఆర్డీవోల లాగిన్, అక్కడి నుండి అదనపు కలెక్టర్ లాగిన్‌కి వస్తాయని, ఫిజికల్ ఫైళ్ల పరిశీలన చేసి, కలెక్టర్‌కు పరిష్కారానికి ఫార్వర్డ్ చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.



## బస్టాండ్లలో షాపులకు ఫైన్

**అధిక ధరలకు వస్తువులను అమ్మితే కఠిన చర్యలు**

**ఖమ్మం, జూన్ 27, ప్రభాతవార్త:**
ఆర్టీసీ బస్టాండ్లలో ఉన్న దుకాణాల్లో వాటర్ బాటిల్లు, తినుబండారాలు,ఇతర వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తూ ఉండటంతో బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికుల తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. 20రూపాయలకు విక్రయించాల్సిన వాటర్ బాటిల్ ఏకంగా 30రూపాయలకు విక్రయిస్తున్నారంటే దోపిడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. దోచుకోవడమే పనిగా పెట్టుకున్న దుకాణాల నిర్వాహకుల తీరుపై వినియోగదారులు సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వటంతో నిబంధనలు పాటించని దుకాణదారులకు జరిమానా విధించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ఉన్న అన్ని ఆర్టీసి బస్టాండ్లలో నిబంధనలు పాటించని దుకాణాలపై అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి జరిమానాలు విధించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న దుకాణాలకు జరిమానా విధించారు. బస్టాండ్లలో అధిక ధరలకు వస్తువులను అమ్మితే యాజమాన్యం దృష్టికి తీసుకురావాలని అధికారులు సూచిస్తున్నారు.

# మైనర్లు డ్రైవింగ్ చేయొద్దు



**క్రైం ఖమ్మం, జూన్ 27,ప్రభాతవార్త:**
ట్రాఫిక్ రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లు వాహనాలపై డ్రైవింగ్ చేయవద్దని ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు విద్యార్థులకు సూచించారు. నగరంలో మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టిన ట్రాఫిక్ పోలీసులు తనిఖీల్లో అధికసంఖ్యలో మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ నేపథ్యంలో పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ఆదేశాల మేరకు ఈ రోజు ట్రాఫిక్‌పోలీసుల ఆధ్వర్యంలో నగరంలోని రిక్కాబజార్ పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, మోటర్ వాహన చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మైనర్లు తెలిసి తెలియని డ్రైవింగ్‌తో జరుగుతున్న ప్రమాదాలు దృష్టిలో ఉంచుకొని మైనర్‌డ్రైవింగ్‌పై స్పెషల్‌డ్రైవ్‌లు నిర్వహిస్తున్నా మని మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే కఠినంగా వ్యవహరిస్తూ మైనర్ డ్రైవింగ్ చేసే వారిపై వాహనాలు ఇస్తూ ప్రోత్స హిస్తున్న తల్లిదండ్రులపై వాహన యజమానులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ మోహన్‌బాబు,ఎస్సై రవి, సాగర్ పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని గురువారం ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దర్శించుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికైన సందర్భంగా భద్రాద్రి రామయ్యను మొక్కులు సమర్పించుకున్నారు. భద్రాద్రి చేరుకున్న మల్లన్నకు స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అదేవిధంగా దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకోగానే అధికారులు, అర్చకస్వాములు దేవస్థాన మర్యాదలతో మేళతాళాల నడుమ ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.





## నగర మాలమహానాడు కమిటీ ఎన్నిక

**కార్పొరేషన్, జూన్ 26, ప్రభాతవార్త:**





నగరంలో నగర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పేరం మల్లయ్య, టౌన్ వైస్ ప్రెసిడెంట్‌గా తలారి రాధాకృష్ణని గురువారం నియమించినందుకు పెద్దలు గుంతేటి వీరభద్రం, పల్లా రాజశేఖర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కమిటి సభ్యుల మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

## నేడు మంచుకొండ ఫీడర్లో విద్యుత్ నిలుపుదల

**రఘునాథపాలెం, జూన్ 27, ప్రభాతవార్త:**
జిల్లా విద్యుత్ పర్యవేక్షక ఇంజనీర్ ఆదేశాల మేరకు శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం వల్ల నిలుపుదల ఉంటుందని మంచుకొండ ఏఈ పోలూరు సతీష్ తెలిపారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ ఫీడర్ నందు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ కేంద్రంలో మరమ్మత్తులు దృష్ట్యా సరఫరా ఉండదని పేర్కొన్నారు. ఫీడర్ మీద ఉన్న వినియోగదారులు సహకరించాలని కోరారు.

# అధికారులతో మున్సిపల్ కమిషనర్ సమీక్ష

**కార్పొరేషన్, జూన్ 27, ప్రభాతవార్త:**
మున్సిపల్ కమిషనర్ అసిస్టెంట్ కమిషనర్‌తో కలిసి శానిటేషన్ ఎస్ఐలతో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్‌తో శానిటేషన్ గురించి గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రతిరోజు ఏఏ కార్యక్రమాలు చేపడుతున్నారనేది ఎస్సైని అడిగి తెలుసుకున్నారు. ఎన్ని డివిజన్లు ఉన్నాయి. ఎంతమంది ఎస్ఐలు ఉన్నారు వారి కింద ఎంత మంది జవాన్లు ఉన్నారనేది అడిగి తెలుసుకున్నారు. ప్రతి జవాన్ ప్రతి ఎస్సై కోఆర్డినేట్ చేసుకుంటూ పనిచేయాలని వారు సూచించారు.డివిజన్‌లో ఏ పనులు చేస్తుంటారు రోడ్డు శుభ్రపర్చడానికి ఎంతమంది వర్కర్స్ ఉన్నారు. కాలువలు తీయటానికి ఎంత మంది పనిచేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఏ డివిజన్‌లో ఎన్ని ట్రాక్టర్లు ఉన్నాయి. ఎన్ని



ఆటోలు ఉన్నాయి, ట్రాక్టర్లు మెయింటెనెన్స్ మెయిన్ గురించి అడిగారు. రోడ్డు పూడ్చే స్లీపింగ్ మిషన్ గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఫాగింగ్ చేస్తున్నారా లేదా ఏ టైంలో చేస్తారు బయో మైనింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. అంతే టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి టౌన్ ప్లానింగ్‌లో మొత్తం ఎంత మంది సిబ్బంది ఉన్నారు. ఎవరెవరు ఏ పని పనిచేస్తున్నారు, ఏమి చేస్తారనేది రివ్యూ తీసుకోవడం జరిగింది.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన పలు సంఘాల నాయకులు

**కార్పొరేషన్, జూన్ 27, ప్రభాతవార్త:**
నగరంలో మున్సిపాలిటి కార్యాలయంలో నూతనంగా కమీషనర్ బాధ్యతలు చేపట్టిన అభిషేక్ అగస్త్యను ఎస్సీ,ఎస్టీ, బీసీ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సేవా సంఘం నాయకులు మాల మహానాడు నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కమీషనర్ చాంబర్‌లో కలిసి పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 17, 27వ డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కేసీఆర్ ప్రభుత్వంలో డివిజన్‌లో ఉన్న పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయించారని అవి కొన్నింటిని ఇవ్వగా ఎలక్షన్ కోడ్ రావడంతో మరికొన్ని ఆగిపోయాయని ఆగిపోయి వాటిని సంబంధించిన అధికారులతో ప్రస్తుత ప్రభుత్వంతో మాట్లాడి ఇప్పించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ,బీసి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సేవా సంఘం, జైభీమ్ నారమళ్ళ, మాల మహానాడు ప్రధాన కార్యదర్శి 27వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లి ఉపేందర్, వైస్ ప్రెసిడెంట్ కర్లపూడి వెంకన్న, పొట్టి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్**

**ఖమ్మం రూరల్, జూలై 27, ప్రభాతవార్త:**
నేడు కూసుమంచి మండలం పాలేరులోని బి.వి.రెడ్డి ఫంక్షన్‌హాల్లో చేపట్టే మెగాజాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర యువజన సర్వీసులు, టిజిఎస్, టిఇపి హైద్రాబాద్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉదయం 10.00గంటల నుండి జాబ్‌మేళా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఫార్మా, ఐటి, మార్కెటింగ్, హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్, కాల్ సెంటర్, డాటా ఎంట్రీ ఆపరేటర్, అడ్మినిస్ట్రేషన్, రియల్ ఎస్టేట్, రిటైల్, హౌజ్ కీపింగ్, స్టోర్ మేనేజర్, డెలివరీ బాయ్, వెల్డర్, ఫిట్టర్, చెఫ్, డ్రైవర్ మొదలగు విభాగాల్లో ఏమి చదువుకొని వారు మొదలుకొని పిజి అర్హతలు కలిగిన యువతీ యువకులు ఇట్టి జాబ్‌మేళాలో పాల్గొని 5వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని నిరుద్యోగ యువత ఉపాధికి ఇది సువర్ణావకాశమని అదనపు కలెక్టర్ తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఫార్మ్జ్.జిఎల్ఇ లింక్ ద్వారా కాని లేదా క్రింద ఫోటోలోని క్యూఆర్ కోడ్‌ను కానీ స్కాన్ చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు.పూర్తి వివరాలకు హెల్ప్‌లైన్ నెంబర్లు 8886711991, 9642333668లను సంప్రదించాలని అదనపు కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మర్యాదపూర్వకంగా మేయర్‌ను కలిసిన కందుకూరి

**కార్పొరేషన్, జూన్ 27, ప్రభాతవార్త:**




నగరంలోని ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం మేయర్ చాంబర్‌లో గురువారం కందుకూరి హేమంత్ సాయి, తండ్రి కందుకూరి లాలు( లేటు)కి ఆర్డిఎంఎ వరంగల్ వారి ఉత్తర్వుల ప్రకారం కారుణ్య నియామకం వార్డ్ ఆఫీసర్‌గా గురువారం బాధ్యతలు స్వీకరించారు. భాధ్యతలు స్వీకరించిన హేమంత్ సాయి ఖమ్మం నగర మేయర్ పునుకొల్లునీరజను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ప్రమాదకర స్థితిలో విద్యుత్ స్తంభాలు

**కార్పొరేషన్, జూన్ 27, ప్రభాతవార్త:**
నగరంలో 18వ డివిజన్ సీతారామనగర్ ఏరియాలో విద్యుత్ స్థంబాలు రోడ్డు మద్యలో ఉండటం వలన వాహనదారులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ అధికారులకు అక్కడి ప్రజలు తమ గోడును వెళ్లబుచ్చుకున్న పట్టించుకునే అధికారులే కరువయ్యారని వారు తెలిపారు. అసలే రోడ్లు బాగాలేక వాహనదారులు, పాదచార్యులు అనేక ఇబ్బందులు పడుతున్నామని వారు తెలిపారు. వర్షాకాలం సందర్భంగా డ్రైనిజీ లేక చినుకుపడితే రోడ్డు మొత్తం బురదతో నిండిపోవడం ఇండ్లలోకి వాటర్ రావడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మన్నారు. అదే విధంగా వర్షాకాలం



సందర్భంగా దోమలతో రోగాల బారీన పడతామని ఆ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి మా సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

## కాసుల రమణ అవినీతిపై విచారణ

**స్పందించిన జిల్లా పంచాయతీ అధికారి**

**బాధితుల నుండి స్టేట్‌మెంట్ రికార్డు**

**పాపటపల్లి పంచాయతీల్లో బహిరంగ విచారణ**

**రఘునాథపాలెం, జూన్ 27, ప్రభాతవార్త:**
కాసులకు కక్కుర్తిపడి ప్రజల నుండి వివిధ రూపాల్లో ముక్కుపిండి వసూలు చేసి అవినీతి పాల్పడిన పంచాయతీ కార్యదర్శిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా పంచాయతీ అధికారి హరికృష్ణను ఆశ్రయించారు. రఘునాథపాలెం మండలం పాపటపల్లి పంచాయితీ కార్యదర్శి మిట్టిపల్లి వెంకటరమణ అవినీతి ఆరోపణలు పురస్కరించుకొని గురువారం విచారణ నిర్వహించారు. ఈ విచారణలో కార్యదర్శి పాపం పండింది,అనుభవించాల్సిందేనని ఆరోపించారు. ఈ మేరకు మండల పంచాయితి అధికారి కె.శ్రీనివాసరెడ్డిని జిల్లా పంచాయితి అధికారి విచారణ అధికారిగా విచారణ చేయమని నియమించారు. తొలి రోజు ఈ మేరకు కార్యాలయంలో బాధితుల నుంచి రాతపూర్వక స్టేట్‌ను రికార్డ్ చేశారు. కార్యదర్శి అక్కడ పనిచేసిన కాలంలో ఏ పనికి ఎవరి దగ్గర ఎంత వసూలు చేశారో అనే దానిపై బాధితుల నుండి పక్కాగా ఆధారాలను సేకరించారు. మరికొందరు వద్ద నుంచి కూడా బాధితుల ఫిర్యాదులను



పురస్కరించుకొని రికార్డు చేయాల్సి ఉందని విచారణ అధికారి తెలిపారు. గతంలో కూడా సదరు కార్యదర్శిపై మీడియాలో పలు కథనాలు వచ్చిన నేపథ్యంలో సైతం వెంకటరమణ అవినీతి అరాచకాలపై అప్పట్లో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ కూడా జిల్లా పంచాయితి అధికారికి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఇటీవల నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ముజామిల్‌ఖాన్‌కు కూడా గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కార్యదర్శితీరుపై ఉన్నతాధికారులు స్పందించి విచారణ నివేదిక అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మండల పంచాయితి అధికారి కె.శ్రీనివాసరెడ్డి ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఉన్నతాధికారులు ఆదేశాలు పురస్కరించుకొని విచారణ విషయాలను తెలుసుకున్నానని ఇంకా కొంత విచారణ చేయాల్సి ఉందన్నారు.పూర్తయిన తర్వాత నివేదికను అందజేస్తానని పేర్కొన్నారు. తదుపరి ఉన్నతాధికారులు తీసుకొనే చర్యలకు బాధ్యులు కావాల్సి ఉంటుందని పేర్కొన్నారు

## ఆర్‌యుబి పనులను పరిశీలించిన - నగర మేయర్

**కార్పొరేషన్, జూన్ 27, ప్రభాతవార్త:**



నగరంలో నగర పాలక సంస్థ సాధారాణ నిధుల నుండి 70లక్షల వ్యయంతో పనులను శ్రీమతి పునుకొల్లు నీరజ గురువారం పరిశీలించడం జరిగింది. 49వ డివిజన్ నుండి 46వ డివిజన్‌కు రహదారి కలుపుతూ రోడ్డు నిర్మాణం, డ్రైనేజీ పనులను పరిశీలించారు. అనంతరం 49వ డివిజన్ మామిళ్లగూడెం నుండి రోడ్డు బైపాస్ ఆంజనేయస్వామి దేవాలయం వరకు రోడ్డు మంజూరు చేయాలని, 49వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుకూరు వెంకటేశ్వరరావు మేయర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి, మాజీ కార్పొరేటర్ దీపక్ చౌదరి, డిఇ శ్రీనివాస్, ఎఇ నవ్యజ్యోతి, ఉపేందర్ నాయక్, ఫరీద్, సింగం, శ్రీనివాసరావు, బాణాల లక్ష్మణ్, సతీష్, భాను తదితరులు పాల్గొన్నారు.

## రేపే న్యాయవాదులకు కొత్త చట్టాలపైన తరగతులు

**ఖమ్మం లీగల్, జూన్ 27, ప్రభాతవార్త:**
ఐఏఎల్‌లు ఆధ్వర్యంలో జూన్ 29న శనివారం ఉదయం 10.30గంటలకు ఖమ్మం పట్టణంలో గట్టయ్య సెంటర్‌లో ఉన్న డిపిఆర్ సిబిల్డింగ్‌లో న్యాయవాదులకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాలపైన తరగతులను నిర్వహిస్తామని, ఈ తరగతులను బోధించటానికి వరంగల్ సీనియర్ న్యాయవాది గంటా విద్యాసాగర్‌రెడ్డి పాల్గొంటారని ఐఏఎల్ అధ్యక్షుడు షేక్ లతీఫ్, కార్యదర్శి ఓరుగంటి శేషగిరిరావులు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.




## ఏజెన్సీలో గిరిజనేతరుల భూములకు రక్షణ కల్పించాలి

**- మంత్రి పొంగులేటికి సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్(ప్రజాపంథ) నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27 :*



ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనేతరుల భూములకు రక్షణ కల్పించాలని, పోడుభూములకు పట్టాలురాని గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని, వలస ఆదివాసీలకు కుల సర్టిఫికెట్లు అందజేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్(ప్రజాపంథ) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్.మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన ఐఎఫ్‌టీయూ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27 :*

సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హైపవర్‌కమిటీ వేతనాల అమలుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ మణుగూరు ఏరియా నాయకులు గురువారం మణుగూరుకు విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగీలాల్, శివరామకృష్ణ, గురుమూర్తి, నాగేశ్వరరావు, ప్రసాద్, కట్టా మహేష్, శ్రీనివాస్, గోపీ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్ఎన్ఎల్ టవర్ నిర్మాణానికి భూమిపూజ

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 కొత్త సైట్‌ఆఫీస్ నందు బీఎస్ఎన్ఎల్ సెల్‌టవర్ నిర్మాణానికి ఏరియా జీఎం దుర్గం రామచందర్ గురువారం భూమిపూజ నిర్వహించారు. ఏరియా అధికారులు డి.శ్యాంసుందర్, నర్సిరెడ్డి, డి.వెంకటేశ్వర్లు, కె.వెంకట్రావు, ఎస్.రమేష్, లక్ష్మీపతిగౌడ్, వీరభద్రుడు, శ్రీనివాస్, మదార్‌సాహెబ్, కార్మిక సంఘాల నాయకులు బి.కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## తాటిచెట్లు అగ్నికి ఆహుతి

*చిన్నగూడూరు,జూన్27,ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని స్థానిక ముత్యాలమ్మ కుంట చెరువు కట్టపై ప్రభుత్వం వన సంరక్షణలో భాగంగా ఈత చెట్లను నాటడం జరిగింది. ఉపాధిహామీ కూలీలు చెరువుకట్టపై ఉన్న తుమ్మ చెట్లను వాటిని కాల్చే క్రమంలో ఈతచెట్లు కూడా అగ్నికి దగ్ధమైయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం గౌడకులస్తుల ఉపాధికి ఈ చెట్లను నాటగా ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం వలన తాటి వనాలు అగ్నికి ఆహుతి అయ్యాయి.

## ఆర్టీఎస్‌ను జెన్కోనే నిర్మించాలి

**- మణుగూరు బీటీపీఎస్ వద్ద టీజీపీఈ జేఏసీ నిరసన**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27 :*



టీఎస్ జెన్కో ఆధ్వర్యంలోనే రామగుండం థర్మల్ స్టేషన్(ఆర్టీఎస్) విద్యుత్ కేంద్రాన్ని నిర్మించాలని డిమాండ్ చేస్తూ గురువారం మణుగూరు బీటీపీఎస్ సీఈ కార్యాలయం వద్ద తెలంగాణ పవర్ ఎంప్లాయీస్(టీజీపీఈ) జేఏసీ సభ్యులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జెన్కో ఆధ్వర్యంలో నిర్మిస్తే విద్యుత్ సంస్థతో పాటు ఉద్యోగులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. ఆర్టీఎస్‌లో నిర్మించబోయే విద్యుత్ కేంద్రాన్ని జెన్కోకు అప్పజెప్పే వరకు ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం చీఫ్‌ఇంజనీరు బి.బిచ్చన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఎస్.శ్రీనివాసరెడ్డి, సి.రాజబాబు, నరేష్, వి.ప్రసాద్, ఎస్.సత్యనారాయణ, బి.కృష్ణ, వీరస్వామి, దయాకర్, వెంకట్రామ్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కల సాకారమైంది

**- దార్శనికుడు కేసీఆర్**

**- సీతారామ ఎత్తిపోతల పథకం ట్రయల్‌రన్ విజయవంతం శుభసూచకం**

**- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27 :*



సీతారామ ఎత్తిపోతల పథకం ట్రయల్‌రన్ విజయవంతం కావడం ఉమ్మడి ఖమ్మం జిల్లాకు శుభసూచకమని, కేసీఆర్ కల సాకారమైందని, దార్శనికుడు కేసీఆర్ అని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలని సంకల్పించిన నాయకుడు కేసీఆర్ అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ట్రయల్‌రన్ విజయవంతమైనందుకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల రైతులకు, ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రంతో పోరాడి సీతారామ ప్రాజెక్టుకు అన్ని అనుమతులు మంజూరుచేయించి 90శాతం పనులు పూర్తిచేయించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. కేసీఆర్ హయాంలోనే మొదటిసారి డ్రైరన్ కూడా నిర్వహించడం జరిగిందన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం సీతమ్మసాగర్ బ్యారేజీ సహా మొత్తం పంప్‌హౌజ్‌ల పని పూర్తయ్యిందన్నారు. లింక్ కెనాల్‌ను పూర్తిచేసి ప్రాజెక్టును సమర్థవంతంగా వినియోగించుకుంటే 6లక్షల75వేల పైచిలుకు ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఆలోచనే తెలంగాణ రైతాంగానికి శ్రీరామరక్ష అన్నారు. ఒకపక్క కాళేశ్వరం నిర్మిస్తూనే మరోవైపు సీతారామ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తిచేసిన ఘనత కేసీఆర్‌దని అన్నారు. ఈ ప్రాజెక్టు ఆగిపోవాలని కాంగ్రెస్ కార్యకర్త తెల్లం నరేష్‌తో కోర్టులో కేసు వేయించింది స్వయానా కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య అని అన్నారు. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు పర్యటనకు వచ్చినా ప్రజలకు ఒనగూరింది ఏమీలేదని, ప్రాజెక్టు వద్ద తట్టెడు మట్టి కూడా పోయలేదన్నారు. దమ్ముంటే సీతారామ ప్రాజెక్టుపై ఎంత ఖర్చుచేశారో చెప్పండి అని, పైసా ఖర్చు పెట్టకుండా స్విచ్ ఆన్‌చేసిన మంత్రి తుమ్మల నా కల నెరవేరిందని చిలకపలుకులు పలకడం హాస్యాస్పదంగా, విడ్డూరంగా ఉందన్నారు. దమ్ముంటే ప్రాజెక్టు పూర్తిచేయాలని జిల్లా ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నానని ఆయన తెలిపారు.

## పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27 :*



గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి అన్నారు. ఆయన గురువారం మణుగూరు సీపీఐ కార్యాలయంలో జరిగిన పార్టీ మండల, పట్టణ కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పినపాక నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధిలో సీపీఐ పాత్ర మరువలేనిదన్నారు. మణుగూరు మండల అభివృద్ధికి కూడా సీపీఐ ఎనలేని సేవ చేసింది అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేయాలని, అందుకోసం ఇప్పటి నుంచే గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో శాఖా సమావేశాలు ఏర్పాటుచేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మికుమారి, ఆర్.లక్ష్మినారాయణ, జంగం మోహన్‌రావు, దుర్గాల సుధాకర్, ఎస్కే.సర్వర్, ఎస్కే.నాయుడు, యడారి రమేష్, కామిశెట్టి రామారావు, పాయం లక్ష్మయ్య, మంగి వీరయ్య, శివయ్య, రామనర్సయ్య, కుటుంబరావు, రాఘవులు, రమేష్, రాజబాబు, జీవీ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం దశలవారీ పోరాటాలు

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ ఇన్‌చార్జి నాగెల్లి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27 :*



కేంద్రంలో కొత్తగా ఏర్పాటైన బీజేపీ ప్రభుత్వం సింగరేణిలో ఉన్న బొగ్గు గనులను మరోమారు వేలం వేయడాన్ని నిరసిస్తూ సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం దశలవారీ పోరాటాలు చేయాలని మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ ఇన్‌చార్జి నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే టీబీజీకేఎస్ నాయకత్వం ఉద్యమ కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ సింగరేణి వ్యాప్తంగా ఉన్న టీబీజీకేఎస్ నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఇందుకు బీఆర్ఎస్‌పార్టీ మద్దతుకావాలని ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను స్వయంగా కలిసి కోరడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, కార్మికశ్రేయస్సు, సింగరేణి పరిరక్షణ కోసం టీబీజీకేఎస్ చేపట్టే ఉద్యమ కార్యాచరణ ప్రణాళికకు బీఆర్ఎస్ పూర్తిమద్దతు ఇస్తుందని ఆయన తెలిపారని అన్నారు. ఈ సమావేశంలో పవన్‌కుమార్, మురళి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర నాయకులకు సన్మానం

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా గాడిపెల్లి మధు, కార్యవర్గ సభ్యులుగా కంకణాల సంతోష్, పెండెం వేణుమాధవ్‌లకు చోటు దక్కిన సందర్భంగా వరంగల్, హన్మకొండ జిల్లా, గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీలో మన జిల్లా నుండి ప్రాతినిధ్యం దక్కటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. యూనియన్ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించాలని, జర్నలిస్టులకు అందుబాటులో ఉండాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్‌క్లబ్ మాజీ అధ్యక్షులు పీవీ మదన్‌మోహన్, గడ్డం కేశవమూర్తి, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు సంగోజు రవి, కొండం రవీందర్‌రెడ్డి, నార్లగిరి యాదగిరి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించండి

## మంత్రులను కలిసిన మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి

*కొత్తగూడెం, జూన్ 27 - (ప్రభాతవార్త):* జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి మంత్రులను కోరారు. అమృత్ పథకం ద్వారా రూ.124.48 కోట్ల నిధులతో మంజూరు కాబడిన మంచినీటి సరఫరా అభివృద్ధి పథకం శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా కొత్తగూడెంకు విచ్చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల



నాగేశ్వరరావులను కలిసి ఆమె మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం



కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించిన సమస్యలను విన్నవించారు. గతంలో సొంత గృహాలు లేని నిరుపేదలకు లాటరీ పద్ధతిన కేటాయించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లను వెంటనే పూర్తి చేయించి వారికి అప్పగించాలని కోరారు. కొత్తగూడెం మున్సిపాలిటీతో నిరుపేదలకు ప్రభుత్వం కేటాయించిన 75 గజాల ఖాళీ స్థలంలో ఇందిరమ్మ పథకం ద్వారా గృహాలు మంజూరు చేయించి వారికి మౌలిక సదుపాయాలు విద్యుత్, డ్రైనేజీలు, రోడ్లు తదితర వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో జీవో క్రమబద్ధీకరణ పట్టాల కోసం ధరఖాస్తు చేసుకొని 25 శాతం సొమ్ము చెల్లించిన వారి పెండింగ్ ధరఖాస్తులు పరిశీలించి వెంటనే పట్టాలు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. నిరుపేద



లబ్దిదారులకు రేషన్ కార్డులు, పెన్షన్ మంజూరు చేయించాలని, పట్టణంలో 27వ వార్డులో ఇండోర్ స్టేడియంకు స్థలం కేటాయించబడి నిర్మాణం కోసం డీఎంఎఫ్ నిధులు నుంచి నిధులు మంజూరు చేశారని, ఆ నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా సహకరించాలని కోరారు. మున్సిపాలిటీలో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని, పట్టణంలో జాతీయ రహదారి ఇరువైపులా సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేయడం కోసం, కొత్తగూడెం పట్టణ కూరలైన్, రైతుబజార్‌లో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

# జిల్లా అభివృద్ధికి సహకరించండి: కూనంనేని

*కొత్తగూడెం, జూన్ 27 - (ప్రభాతవార్త):* భద్రాద్రి కొత్తగూడెం ఎంతో చైతన్యవంతమైన జిల్లా అని, ఈ జిల్లాలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేసి సహకరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెంలో రూ.124.48 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేసేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు హాజరయ్యారు. గత పాలకులు చేతిలో ఘోరంగా దెబ్బతిన్న ప్రజలు ఎన్నో ఆశలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏరికోరి తెచ్చుకున్నారని, ఈ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు కోర్కెల మేరకు పనిచేయాలని కోరారు. జిల్లా అన్ని రంగాల్లో



పూర్తిగా అభివృద్ధి పథంలో నడవాలంటే ప్రభుత్వం చొరవ చూపి ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలను కలుపుతూ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, ఇలా చేయడం ద్వారా ప్రజలు మేలు చేకూరడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని చెప్పారు. పాల్వంచ కేంద్రంలో 800 మెగావాట్ల విదునయత్ ఉత్పత్తిని ఏర్పాటు చేయాలని, కొత్తగూడెం, పాల్వంచలో నెలకొన్న సర్వే నంబర్ల సమస్యకు పరిష్కారం చూపాలని, సీతారామా ప్రాజెక్ట్ ద్వారా జిల్లాకు ఎలాంటి ఉపయోగం లేదని, దీనిని ఇరిగేషన్ మంత్రికి వివరించారు. ప్రాజెక్టుల ద్వారా గోదావరి జలాలలు ఈ జిల్లాలోని భూములను కూడా తడిపేందుకు ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకట్రావ్, కోరం కనకయ్య, రాందాస్ నాయక్, జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీఎంపీఎఫ్ ట్రైపార్టీయేట్ కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం, పెన్షన్ అదాలత్

*రుద్రంపూర్, జూన్ 27 - (ప్రభాతవార్త):* సింగరేణి కొత్తగూడెం ఏరియాలో జీఎం ఆఫీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సీఎంపీఎఫ్ కమిషనర్ కనకమ్మ అధ్యక్షతన సీఎంపీఎఫ్ ట్రైపార్టైట్ కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం, పెన్షన్ అదాలత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఏరియా జీఎం శాలెంరాజు ముఖ్య అతిథిగా, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ మల్లికార్జున్‌రావు, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీ ఎండీ రజాక్, ఏరియా సింగరేణి అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ ఉపేందర్‌బాబులు ప్రత్యేక ఆహ్వానితులుగా ఈ కార్యక్రమం పాల్గొనడం జరిగింది. ముందుగా



అసిస్టెంట్ రీజినల్ కమిషన్ నుంచి ప్రమోషన్‌పై రీజినల్ కమిషనర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా కమిషనర్‌కు ఏరియా జీఎం పుష్పగుచ్ఛంతో పాటు శాలువ కప్పి సన్మానించారు. అనంతరం జీఎం మాట్లాడుతూ... సీఎంపీఎఫ్ ఆఫీస్ కమిషనర్ సహకారంతో పదవీ విరమణ పొందిన ఉద్యోగస్తుల సీఎంపీఎఫన సెటిల్మెంట్‌లను



సకాలంలో వారికి అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సివిల్ రామకృష్ణ, హెచ సుమలత, డీజీఎం పర్సనల్ శివకేశవరావు, చిరంజీవి, డీవైపీఎం శ్రావణ్‌కుమార్, సీనియర్ పీవోలు మజ్జి మురళి, దేవదాస్, విజయ సందీప్, అజయ్, సీనియర్ అసిస్టెంట్ వెంకటరమణ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# వీకే వర్క్‌షాప్ క్రెడిట్ సొసైటీ ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ ప్యానెల్ గెలుపు

## ఏరియా వర్క్‌షాప్ ఉద్యోగుల విజయం: రజాక్

*రుద్రంపూర్, జూన్ 27 - (ప్రభాతవార్త):* సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని వర్క్‌షాప్ క్రెడిట్ సొసైటీ ఎన్నికల్లో మొతతం ఏడు డైరెక్టర్ స్థానాలు ఐఎన్‌టీయూసీ ప్యానల్ ద్వారా గెలిచిన సొసైటీ డైరెక్టర్ అభ్యర్థులు ఆరుగురు స్థానాల్లో 5 జనరల్ కేటగిరిలో, 1 మహిళా రిజర్వేషన్‌లో విజయం సాధించారు. ఈ సందర్భంగా ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ మాట్లాడుతూ.... ఐఎన్‌టీయూసీ ప్యానల్ ద్వారా పోటీ చేసి గెలిపిస్తే అభ్యర్థులను అభినందించారు. అలాగే ఓటు వేసి గెలిపించిన ప్రతీ ఒక్క ఉద్యోగికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. క్రికెట్ సొసైటీ ఎన్నికల్లో సజావుగా సాగడానికి సహకరించిన తోటి నాయకులు, కార్యకర్తలు ఉద్యోగులందరికి ఐఎన్‌టీయూసీ తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రంగులు చల్లుకొని స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ సత్తార్‌పాషా, యాకుబుద్దీన్, దుర్గాప్రసాద్, నాగమోహన్, కిరణ్‌కుమార్, జయరాజ్, ఈశ్వర్‌రావు, ఆధార్, గొగ్గల శ్రీనివాస్, ఖాజాపాషా, కొప్పుల



కుమార్, శ్రీమన్నారాయణ, కాసర్ల మోహన్, గోపాల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# సికిల్‌సెల్ అనీమియాపై విద్యార్థులకు అవగాహన



*చంద్రుగొండ, జూన్ 27 - (ప్రభాతవార్త):* చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సికిల్ సెల్ అనీమియాపై మండల వైద్యాధికారి డాక్టర్ తనూజ విద్యార్థులకు అవగాహన కల్పించారు. గురువారం అన్నారంతండా ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్, చంద్రుగొండలోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల, సెయింట్ జోసెఫ్ పాఠశాలల విద్యార్థులకు సికిల్ సెల్ అనీమియాపై ప్రజలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేయడం వల్ల ఒక్కొక్కసారి ప్రాణాంతకం కావచ్చని అన్నారు. మానవ శరీరంలో గుండ్రంగా ఉండే ఎర్ర రక్తకణాలుసికిల్ సెల్ అనిమియా వల్ల కొడవలి ఆకారంలో మారి రోగికి అతినీరసం, రక్తహీనత, బాధకరమైన ఎపిసోడ్ నొప్పి, శరీర ఇన్ఫెక్షన్లు, దృష్టి సమస్యలు, చేతులు, కాళ్ల వాపు, నీరు చేరడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇమాం, శ్రీనివాస్, లక్ష్మీ, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# చెరువును తలపిస్తోన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

- మురుగునీరు పక్కనే విద్యార్థులకు విద్యాబోధన
- అంటురోగాలు ప్రబలే అవకాశం ఉందంటున్న తల్లిదండ్రుల

*చంద్రుగొండ, జూన్ 27 - (ప్రభాతవార్త):* చిన్నపాటి వర్షానికే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల చెరువును




తలపిస్తోంది. దీంతో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు సైతం అంటురోగాల బారిన ప్రబలే అవకాశం ఉందంటూ ఆందోళన చెందుతున్నారు. చంద్రుగొండల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో రెండు రోజులుగా కురుస్తున్న చిరుజల్లులకు పాఠశాల ప్రాంగణం మొత్తం మోకాళ్లలోతు నీట్లు నిలవడంతో చిన్నపాటి చెరువును తలపిస్తోంది. పాఠశాల చుట్టూ ఐదు అడుగుల మేర ఎత్తులో ఉండటంతో పాఠశాలలో నీరు ఎటూ వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. గత ప్రభుత్వం పాఠశాలలో నీరు నిల్వ ఉండకుండా ఉపాధిహామీ పథకం కింద రెండు భారీ ఇంకుడు గుంటలను ఏర్పాటు చేశారు. ఇటీవల మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా పనులు చేపట్టిన సదరు కాంట్రాక్టర్ ఇంకుడు గుంటలను పూడ్చివేయడంతో వర్షపునీరు ఎటూ వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో మురికి నీటి పక్కనే విద్యార్థులకు చదువులు చెప్పడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీటి వల్ల అంటురోగాలు సోకే అవకాశం ఉందని తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపించడానికి భయపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాలలో వర్షపునీరు నిల్వ లేకుండా చరయలు తీసుకోవాలని తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయంలో హుండీల లెక్కింపు



కామేపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:
కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయంలో గురువారం హుండీలను లెక్కించారు. ఖమ్మం దేవాదాయ శాఖ పరిశీలకురాలు ఆర్. సమత పర్యవేక్షణ లో నిర్వహణ అధికారి నల్లమోతు శేషయ్య సమక్షంలో హుండీలను లెక్కించగా రూ.19568 వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమలో జూనియర్ అసిస్టెంట్ బడాటి వర ప్రసాద్, అర్చకులు బాచిమంచి పుల్లయ్య శర్మ, సిబ్బంది, భక్తులు యం. శ్రీనివాసరావు, మహేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ లో చేరిక



కామేపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:
కామేపల్లి మండలం బాసిత్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ కి చెందిన 10 కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో టిపిసిసి జనరల్ సెక్రటరీ రామ్ రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ ప్రతినిధుల సమక్షంలోకాంగ్రెస్ పార్టీలో చేరారు. కండువలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన పథకాలను, అధికారం వచ్చిన వెంటనే మాట ఇచ్చిన ప్రకారం అమలు చేస్తుందని, రెండు లక్షల రుణమాఫీ చేయడం రైతన్నలకు చాలా మేలని, ఇంకా అనేక సంక్షేమ పథకాలను త్వరలోనే ప్రతి ఇంటికి చేరుతాయని దీనివల్లనే రాష్ట్రంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని పేర్కొన్నారు. అలాగే భాసిత్ నగర్ లో చేరిన టిఆర్ఎస్ కు చెందిన జక్కుల పూజిత, వార్డు మెంబర్ జక్కుల శివ లీల, వార్డ్ మెంబర్ జక్కుల అప్పారావు, జక్కుల కృష్ణ, జక్కుల అప్పయ్య, రవి, బాబు గుంటి లింగయ్య, గుంటి సుధీర్, సుధాం, జక్కుల ముత్తమ్మ, దారావత్ మంగీలాల్ చేరినందుకు అభినందనలు తెలుపుతూ, పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు కల్పిస్తామని, కార్యకర్తలకు అండగా ఉంటామని, అందరు కలిసి సమిష్టిగా రాబోయే స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, సొసైటీ సభ్యులను గెలిపించుకోవాలని ఈ సందర్భంగా నాయకులును కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీపీ బి.సునీత రామదాస్, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, జి.గబ్రు నాయక్, సొసైటీ అధ్యక్షులు



గుజ్జర్లపూడి రాంబాబు, ధనియాకుల హనుమంతరావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవుళ్ళ రామకృష్ణ, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వరి కోళ్ళు సైదులు, మాజీ సర్పంచ్ ధారావత్ బాలు నాయక్, బత్తుల కృష్ణ, జక్కంపూడి శ్రీను, కిషన్, శ్రీను, లావుడియా వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటువేసి గెలిపించిన వారికి ధన్యవాదాలు



రుద్రంపూర్, జూన్ 27 - ప్రభాతవార్త:
వీకే వర్క్‌షాప్‌లో జరిగిన క్రెడిట్ సొసైటీ ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించిన ప్రతీ ఒక్కరికి ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్‌గా శ్రీకాంత్‌శర్మ గెలుపొందారు. ఏడుగురు అభ్యర్థులత్లో ఆరు స్థానాలు గెలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా అధికారుల నుంచి అభ్యర్థులు గెలిచిన పత్రాలను అందుకున్నారు.

## జేసీసీ సమావేశంలో పాల్గొన్న లక్ష్మారెడ్డి



కొత్తగూడెం, జూన్ 27 - ప్రభాతవార్త:
ఏబీకేఎంఎస్ బీఎంఎస్ తరపున సీఐఎల్ ప్రధాన కార్యాలయం కోల్‌కత్తాలో గురువారం జరిగిన అపెక్స్ జేసీసీ సమావేశంలో బొగ్గు పరిశ్రమల ఇంచార్జి కొత్తకాపు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఎన్ఈసీలో మూసివేసిన మరో గనిని త్వరలో తెరవాలని, గౌహతిలో ప్రస్తుతం ఉన్న భవనాన్ని పునరుద్ధరించి శిక్షణా సంస్థగా అభివృద్ధి చేయాలన్నారు. ప్రమాదాలను నివారించడానికి మైనింగ్ ప్రాంతంలో భద్రతా చర్యలు ఖచ్చితంగా అమలు చేయాలని, అన్ని గనుల్లో బోర్డర్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, ఓసీఎంలలో తేలికపాటి, భారీ వాహనాలకు వేరువేరుగా రోడ్లు వేయాలని అన్నారు. పర్యవేక్షక సిబ్బంది పదోన్నతికి సంబంధించిన విధానాన్ని ఏరియా స్థాయిలో కాకుండా కంపెనీ స్థాయిలో అభివృదినద చేయాలని, కరోనా సమయంలో మూసివేయబడిన అన్ని ప్రాంత హాలీడే హోమ్‌లను పునరుద్ధరించాలని, అయోధ్య, వారణాసి, తిరుపతి, కన్యాకుమారి ధార్మిక ప్రదేశాల్లో కొతనత హాలీడే హోమ్‌లు తెరవాలని అన్నారు.

## అనాథ శరణాలయంలో దుస్తులు పంపిణీ



కొత్తగూడెం అర్బన్, జూన్ 27 - ప్రభాతవార్త:
ఆదర్శ మహిళా సేవా సంఘం ఫౌండర్ కంచర్ల విమల, కొత్తగూడెం తెల్లాకుల పద్మ ఆధ్వర్యంలో రైటర్‌బస్తీలోని సత్యసాయి ఆశ్రమంలో పిల్లలకు స్పోర్ట్స్ షాట్స్, బనియన్లు, టవల్స్, వృద్ధులకు లుంగీలు, బిస్కెట్ ప్యాకెట్లు, పుస్తకాలు, పెన్నులు, ఫుడ్ ఐటమ్స్‌ను పంపిణీ చేశారు. పాల్వంచకు చెందిన మహిళా సేవా సంఘం సభ్యులు పార్వతి అనాథ పిల్లలకు స్నాక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కొత్తగూడెం, జూన్ 27 - ప్రభాతవార్త:
తెలంగాణ ం ా ( ష ట వ ంచాయ ుతీరాజ్ శాఖా మంత్రి దనసరి అనసూయ (సీతక్క) జిల్లా పర్యటనలో భాగంగా మణుగూరులో పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మలవరపు రాజేష్, ప్రధాన కార్యదర్శి గొల్లపూడి శ్రీనివాసరావులు వినతి పత్రం అందించారు. మినిస్టీరియల్ ఉద్యోగుల సీనియార్టీ లిస్టులు తయారు చేసి ప్రమోషన్లు, సూపరింటెండెంట్‌ల గెజిటెడ్ హోదా కల్పించాలని, ఇతర సమస్యలపై మంత్రితో చర్చించారు. మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, బానోత్ నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, రవీందర్బఆబు, శ్రీనివాసకుమార్, పిచ్చేశ్వర్‌రావు, వీసం రాఘవయ్యలు పాల్గొన్నారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## శౌరి కుటుంబ సభ్యున్ని కలిసిన భట్టి



చుంచుపల్లి, జూన్ 27 - ప్రభాతవార్త:
నియోజకవర్గ టీపీసీసీ మెంబర్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ శౌరి కుటుంబానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విచ్చేసి పరామర్శించారు. ఆయనతో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, మాలోత్ రాందాస్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## స్విమ్మింగ్‌లో త్రివేణి విద్యార్థి ప్రతిభ

లక్ష్మీదేవిపల్లి, జూన్ 27 - ప్రభాతవార్త:



ఈ నెల 22, 23 తేదీల్లో హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయిలో ఆక్వాటిక్ పినామిన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన హైదరాబాద్ స్విమ్మింగ్ ఛాంపియన్‌సిప్ 2024, అండర్ 15 విభాగంలో స్థానిక లక్ష్మీదేవిపల్లి త్రివేణి పాటశాలలో 9వ తరగతి చదువుతున్న వి. సాయిశ్రీహిత్ రెండవ స్థానం సాధించి రజత పతకాన్ని గెలచుకున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సింగ్, వైవీ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ దిశగా అందరూ మొక్కలు నాటాలి

లక్ష్మీదేవిపల్లి, జూన్ 27 - ప్రభాతవార్త:



మండలంలోని శ్రీరామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కాలేజీలో పర్యావరణ ప్రేమికులు, ప్రకృతి వైద్యులు డాక్టర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించాలని భావితరాలకు మనం ఇచ్చే అతిపెద్ద కానుకగా ఇదేనని, అత్యధికంగా నమోదవుతున్న ఉష్ణోగ్రతల నుంచి పర్యావరణ కాలుష్యం నుంచి మనల్ని మనం రక్షించుకోవాలి అంటే విరివిగా మొక్కలు నాటాలని అన్నారు. వివిధ రకాల జంతు, జీవరాశులు, పక్షులు కనుమరుగవుతున్నాంటే



కారణం అడవులను మనం సంరక్షించుకోకపోవడం వల్ల రానున్న రోజుల్లో తీవ్ర అనర్థాలు ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిచ్చయ్య, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, శ్రీనగర్ మాజీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్ పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణపై ఉక్కు పాదం

**కారేపలి, జూన్ 27, ప్రభాతవార్త :**

మాదకద్రవ్యాల నిమంత్రణపై ప్రభుత్వ ఉక్కు పాదం మోపిందని తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సి ఉంటుందని కారేపల్లి రూరల్ సీఐ తిరుపతి రెడ్డి మండల తాసిల్దార్ ఎస్ సంపత్ కుమార్ అన్నారు కారేపల్లి రూరల్ సిఐ తిరుపతి రెడ్డి కారేపల్లి ఎస్సై ఎన్ రాజారామ్ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ అధికారులు విద్యార్థులచే మారకద్రవ్యాలు నియంత్రించాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ సెంటర్ ద్వారా బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్ వద్ద ర్యాలీని ఉద్దేశించి వారు మాట్లాడుతూ డ్రగ్స్ కు అలవాటుపడి యువత తమ మేధాశక్తిని వృథా చేసుకోకూడదన్నారు. డ్రగ్స్ ఒక సారి వాడినా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గంజాయి డ్రగ్స్ వినియోగాన్ని యూత్ సోషల్ స్టేటస్, ఫ్యాషన్గా ఎంచుకుంటోందని, దీనిద్వారా విలువైన జీవితాలు నష్టపోతారని ఆయన అన్నారు భవిష్యత్ లక్ష్యాలను ఎంచుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ తీసుకుని వాహనాలు నడిపితే



రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. సహనం కోల్పోయి ఇతరులపై దాడులు, హత్యలు, దొంగతనాలాంటి నేరాలకు పాల్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. స్కూళ్లు, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయిస్తున్నా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. మాదక ద్రవ్యాల వ్యసనంతో నేరాలు పెరుగుతున్నాయన్నారు ఈ నేరాల్లో యువకులే ఎక్కువగా ఉంటున్నారని అన్నారు. డ్రగ్స్ వ్యసనం యువతను నిర్వీర్యం చేస్తోందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై నిఘాపెట్టాలన్నారు. మాదకద్రవ్యాలతో తలెత్తే దుష్పరిణామాలపై గురించి జాగృతం చేయాలని సూచించారు అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్ట చర్యలు



చేపడుతున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల క్రమవిక్రయాలు, రవాణాపై సమాచారాన్ని ఎస్ఇబి టోల్ ఫ్రీ నంబరు 14405కు అందించాలని కోరారు. అనంతరం కారేపల్లి ఎస్సై రాజారావు మాదకద్రవ్యాల నియంత్రణలో భాగస్వాములమవుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి ఎక్సైజ్ ఎస్సై వసంత, మండల వైద్యాధికారి సురేష్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ సౌజన్య, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ మీటకోటి సింహాచలం, నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్ అడపా పుల్లారావు, పోలీసు సిబ్బంది రమేష్, వెంకన్న, శంకర్, శివ, నరేందర్, శంకర్, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ పార్థసారథి, కానిస్టేబుళ్లు జాన్ పాషా, మదార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నేతలు



**కారేపల్లి, జూన్ 27,, ప్రభాతవార్త :**

సింగరేణి మండలం కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద గల మీరా టెంట్ హౌస్ యజమానికూతురి వివాహానికి హాజరైన నూతన వధూవరులను నాయకులు ఆశీర్వదించారు జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ ఖలీలుల్లా ఖాన్ ముజ్జు కాజా చెవుల శీను మైపా పేరయ్య సోమందుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం వైరాకి వార్షిక సమీక్ష సమావేశంలో పురస్కారాలు



**వైరా, జూన్27,ప్రభాతవార్త:**

అటారి జోన్10పరిధిలో ఉండే నాలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ, పాండిచ్చేరి రాష్ట్రాల్లో ఉండే 72 కృషి విజ్ఞాన కేంద్రాల వార్షిక సమీక్ష సమావేశం, జాతీయ పొగాకు పరిశోధన కేంద్రం, రాజమండ్రి నందు ఈ నెల25 నుండి 27 వరకు మూడు రోజులపాటు జరిగింది. ఈ వార్షిక సమీక్ష సమావేశంలోనాలుగు రాష్ట్రాల్లో ఉండే కృషి విజ్ఞాన కేంద్రాల గత సంవత్సరం 2023-24లో చేసిన వివిధ కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. అదేవిధంగా చివరి రోజున గురువారం నాలుగు రాష్ట్రాల్లో ఉండే ఆయా కృషి విజ్ఞాన కేంద్రాలు యొక్క పనితీరు, రైతులకు అందించే సేవలకు గాను వివిధ పురస్కారాలు ఇవ్వడం జరిగింది. ఈ నేపద్యంలో కృషి విజ్ఞాన కేంద్రం వైరా చేసిన పనితీరుకు తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన ర్యాంకింగ్స్ లో మొదటి స్థానం రావడం జరిగింది. వైరా కృషి విజ్ఞాన కేంద్రానికి నాలుగు అవార్డులు ముఖ్యంగా ఆదాయ ఉత్పత్తిలో, రైతుల డేటా బేస్‌లో, రైతులకు ఎప్పటికప్పుడు వివిధ మాధ్యమాల ద్వారా వాతావరణం, సస్యరక్షణ, నూతన సాంకేతిక, వివిధ యాజమాన్య పద్ధతుల గురించి సందేశాలు పంపినందుకు గాను, జిల్లాలో నేరుగా వరివిత్తే పద్ధతి గురించి అవగాహన కల్పిస్తూ అధిక విస్తీర్ణంలో రైతుల సాగు చేసేలా తోడ్పడుతున్నందుకు గాను అటారి జోన్10, డైరెక్టర్ డాక్టర్ షేక్‌ఎన్.మీరా, జాతీయ నూనె గింజల సంస్థ డైరెక్టర్, డాక్టర్ ఆర్‌కె.మాతూర్ చేతుల మీదుగా కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్, డాక్టర్ కెవి.రవికుమార్ పురస్కారాలు తీసుకోవడం జరిగింది. ఈ నేపదనయంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి రఘునందన్‌రావుకి, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ వి.సుధారాణికి, విశ్వవిద్యాలయం ఉన్నత అధికారులకి, మధ్య తెలంగాణ మండలి అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసర్చ్ డాక్టర్ ఆర్.ఉమారెడ్డికి, జిల్లా వ్యవసాయ, అనుబంధ శాఖలకు, జిల్లాలో ఉండే రైతులకి, మీడియా మిత్రులకు, కృషి విజ్ఞాన కేంద్రం వైరా సిబ్బందికి అందించిన తోడ్పాటు, సహకారానికి కెవికె వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## మండలాల ఆరోగ్య కేంద్రాలు ప్రతిష్ట చేయాలి: మద్దోజు శ్రావణ్‌కుమార్



**వైరా, జూన్27,ప్రభాతవార్త:**

స్థానిక వైరా సిపిఐ కార్యాలయం నందు బూక్యా సాయికుమార్ అధ్యక్షతన వైరా నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మద్దోజు శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న మండల కేంద్రాల్లో 30 పడకల ఆసుపత్రులను మెరుగైన వైద్యసేవలు అందించాలని, గ్రామాల్లో ప్రస్తుతం వర్షాకాలం మొదలైనందున యుద్ధప్రాతిపదికన గ్రామాల్లో ఉన్నటువంటి వ్యాధులపై సమీక్ష నిర్వహించి అవసరం అయితే గ్రామాల్లో క్యాంపులు నిర్వహించాలని అన్నారు. నియోజకవర్గస్థాయిలో 100 పడక గదుల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని, వైరాని వెంటనే 100 పడక గదుల ఆసుపత్రిగా ఏర్పాటు చేసి పేద ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. దోమలు ఎక్కువగా ఉన్నటువంటి ప్రాంతాల్లో దోమ తెరలను ఇవ్వాలని ఆయన కోరారు. ప్రతి సంవత్సరం వైద్యం లేక ఎంతోమంది అభాగ్యులు చనిపోతున్నారని, ఇప్పటికైనా గ్రామాల్లో ఎప్పటికప్పుడు సర్వేలు నిర్వహించి తద్వారా ముందుకు పోవాలని ఆయనకోరారు. లేనియెడల అఖిల భారత యువజన సమైక్య ఆధ్వర్యంలో మెరుగైన సేవలు అందించే వరకు పోరాటం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రామారావు, ఆకాష్, సురేష్, నరేందర్, మహేష్, పల్లవి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి నిలయంలో వర్ధన్‌శ్రీ జన్మదిన వేడుకలు



**వైరా, జూన్27,ప్రభాతవార్త:**

మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వైరా మండలం కొండకొడిమ గ్రామస్థులు సంపసాల నర్సింహారావు, భవాని దంపతుల కుమారుడు సంపసాల వర్ధన్‌శ్రీ జన్మదిన వేడుకలను గురువారం బోనకల్‌లోని మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయం నందు ఘనంగా నిర్వహించారు. శాంతి నిలయంలోని దివ్యాంగులకు స్వీట్లు, అరటిపండ్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ అమ్మనాన్నలు లేని అనాథ దివ్యాంగ పిల్లలు మధ్య తమ కుమారుడి పుట్టినరోజు వేడుకలు జరిపిన సంపసాల నర్సింహారావు, భవాని దంపతులను అభినందించారు. మన జీవింతలోని ముఖ్యమైన వేడుకలను శాంతి నిలయంలోని పిల్లల మధ్య జరుపుకోవడం వలన ఇక్కడ ఉన్న పిల్లలకు కూడా సంతోషం కలుగుతుందని, మానవత్వంతో దివ్యాంగులను ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంపసాల నర్సింహారావు, సంపసాల భవాని, చంటి, సంపసాల మానస, సంపసాల రాణి, సంపసాల వెంకటకృష్ణ, సిస్టర్స్ శ్యామల, ప్రేమ, రోజా, లియా తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి చేయూత ట్రస్ట్ సహాయం

**కొణిజర్ల, జూన్27,ప్రభాతవార్త:**

సమాజం ప్రగతి దిశగా అభివృద్ధి సాధించాలంటే విద్యతోనే సాధ్యమని ప్రముఖ చేయూత ట్రస్ట్ చైర్మన్ వేల్పుల జయరాజు అన్నారు. చిన్నమునగాల గ్రామ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు చేయూత ట్రస్ట్ వారు పలురకాల నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు విద్యాసామాగ్రిని, స్థానిక అంగన్‌వాడీ సెంటర్‌కు కుర్చీలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్యవతి, స్థానిక మాజీ సర్పంచ్‌లు



పాపగంటి నాగభూషణం, కాంపెల్లి స్వప్నలతో కలిసి గురువారం అందించారు. ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ సమాజం అభివృద్ధి దిశగా ప్రగతి సాధించాలంటే విద్యతోనే సాధ్యమని, విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు



చేరుకోవాలని ఆకాంక్షించి విద్యాభివృద్ధి కొరకు చేయూత ట్రస్ట్ ఎల్లవేళలా కృషి చేస్తూ సాయపడుతుందని, అందుకు చేయూత ట్రస్ట్‌కు అండగా ఉంటున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో జమలయ్య, చిన్నబాబు, పాపగంటి రవి, రమాదేవి, ప్రిస్కిల్లా, , కస్తూరి, కాంపల్లి సురేష్, పాపగంటి రాజేష్, యువకులు, విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారు.

## పాఠశాలలు పరిశీలించిన జిల్లా పరిషత్ చైర్మన్

*కల్లూరు, జూన్ 27, (ప్రభాతవార్త)*

కల్లూరు బాలికోన్నత పాఠశాలను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ గురువారం పరిశీలించి పాఠశాలలోని మన ఊరు - మన బడి పనులు జరిగిన తీరును, అభివృద్ధి మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పొదిల పద్మ, ఎంపిపి రఘు, జట్పిటిసి అజయ్‌కుమార్, ప్రముఖులు రఘు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

## శ్రీ షిరిడి సాయి దేవాలయంలో ప్రత్యేక పూజలు



*కల్లూరు, జూన్ 27, (ప్రభాతవార్త)*

రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు అంకిరెడ్డి సుధీర్‌రెడ్డి గురువారం కల్లూరులోని శ్రీ షిరిడి సాయి రామ ధాన్య మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికంగా ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందుతూ, ప్రశాంతంగా జీవిస్తూ ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు ఆయన్ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొప్పరపు బలరాం, బాలాజి, శ్రీనివాస్, హరి, మురళి, అర్చకులు మధుసూదన శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు నిర్వహిస్తున్న శిక్షణను పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు

*కల్లూరు, జూన్ 27, (ప్రభాతవార్త)*

కల్లూరులోని గురుకుల కళాశాలలో అంగన్‌వాడీ టీచర్లకు గత వారం రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణను గురువారం రాష్ట్ర పరిశీలకులు భావన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మెహరున్నిసాబేగం, ఏసిడిపిఓ మహబూబ్ అలి, పర్యవేక్షకులు మహలక్ష్మి, విజయలక్ష్మి, భవాని, మధులత, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



*కల్లూరు, జూన్ 27, (ప్రభాతవార్త)*

కల్లూరు పట్టణానికి చెందిన కోఆపరేటివ్ బ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయ్ గంగుల పుల్లయ్య ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా గంగుల పుల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దబోయిన దుర్గా ప్రసాద్, ఎంపిటిసిలు కొండూరు కిరణ్‌కుమార్, మాదిరాజు లక్ష్మణరావు, ఎస్‌కె. అఫ్రోజ్, చోటు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం ఆలోచించాలి



*తల్లాడ, జూన్ 27, (ప్రభాతవార్త)*

భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా తల్లాడ మండలంలో గురువారం యువజన సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటి సభ్యులు సత్తెనపల్లి నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం ఆలోచించాలని ఆయన కోరారు. అంతే కాకుండా గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టులను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. మెగా డిఎస్సీ వేసి విద్యాశాఖలో ఉన్న ఖాళీలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు లక్ష్మీనారాయణ, విక్రమ్, కిరణ్, శివ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడికి ఆర్థిక సహాయం అందించి భరోసాగా నిలిచిన స్నేహితులు

### - 1991-1992 సంవత్సరపు పూర్వ విద్యార్థులు



*తల్లాడ, జూన్ 27, (ప్రభాతవార్త)*

తనతో కలిసి చదివిన మిత్రుడు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని, బిల్లు చెల్లించడంతో పాటు మీకు అండగా ఉంటామని, మాతో కలిసిన చదివిన నీకు అండగా ఉంటామని భరోసా కల్పించి, పలువురికి మార్గదర్శకంగా నిలిచారు 1991-92వ సంవత్సరానికి చెందిన తల్లాడ పూర్వ విద్యార్థులు. వివరాల్లోకి వెళితే.. రెండు దశాబ్దాల క్రితం తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రులు విద్యాభ్యాసం ముగిశాక వివిధ ప్రదేశాల్లో స్థిరపడి ఎవరి పనుల్లో వారు నిమగ్నమయ్యారు. తమతో కలిసి చదువుకున్న మండల పరిధిలోని గొల్లగూడెంకు చెందిన మిత్రుడు జి. వెంకట్ అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మంలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తోటి మిత్రులు ఆసుపత్రికి వెళ్ళి అండగా నిలిచారు. అంతేగాక ఆసుపత్రిలో అయిన ఖర్చు కూడా వారే భరించి వెంకట్ కుటుంబానికి మనోధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు, డాక్టర్ జేఏసి నేత కటికాల కృష్ణారావు, ఎం. ప్రతాప్, మౌనిక శిల్ప యజమాని గుర్రం కృష్ణకుమారి, దేవిశెట్టి కళావతి, అనిత, సరికొండ అప్పలరాజు, ఉపాధ్యాయుడు పఠాన్ రహీం, కానిస్టేబుల్ షేక్ అక్బర్, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ మిట్టపల్లి నరసింహారావు అండగా నిలిచారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## గాంధీ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల



*సత్తుపల్లి, జూన్ 27, (ప్రభాతవార్త):*

సత్తుపల్లి పట్టణానికి చెందిన దుర్గా మెడికల్ షాప్ అధినేత గుడిపూడి గాంధీ తండ్రి దుర్గారావు ఇటీవల మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయశాఖ, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, చేనేత శాఖ మంత్రి నాగేశ్వరరావులు ఎన్టీఆర్ జిల్లా కొండూరు గ్రామంలోని గాంధీ స్వగృహానికి వెళ్లి దుర్గారావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుమారుడు గాంధీని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మంత్రి తుమ్మల వెంట మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల అధినేత చలసాని సాంబశివరరావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, దొడ్డ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ వ్యతిరేకించండి

### ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి రామయ్య




*సత్తుపల్లి, జూన్ 27, (ప్రభాతవార్త):*

తెలంగాణ రాష్ట్రంలోనే బంగారమైన బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి జి. రామయ్య పిలుపునిచ్చారు. గురువారం స్థానిక నీలం రామచంద్ర భవనంలో ఆ సంఘ సమావేశం ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ కేంద్రంలో మోడి ప్రభుత్వం అధికారంలోకి రావడం దుర్మార్గమైన చర్య అని, ప్రజల సంపదలను అంబానీకి, ఆదానీలకు అప్పగించడం నీతిమాలిన చర్యకాదా అని విమర్శించారు. ముఖ్యమంత్రి కిషన్‌రెడ్డి సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం మాత్రమే మేము చేస్తామని చెప్పడం నీతి బాహ్యమైన చర్య అని, బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి మాత్రమే అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రైవేటీకరణ వల్ల కార్మిక కుటుంబాలు రోడ్డుపాలు చేస్తున్నారని, గోదావరి సంపద అయిన సింగరేణి రణ కోసం కార్మిక వర్గం తిరుగుబాటు చేయాలని, ప్రజల సంపదను కాపాడాలని అధికారులను కోరారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్పు చేసే ఆలోచనను విరమించుకోవాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఎ. వెంకన్న డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల మార్పుపై కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి ప్రకటించాలని, గ్రామ పంచాయతీ, మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక వేతనాలు పెంచాలని, పై రిగిన ధరలను తగ్గించాలని, అసంఘటిత రంగ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని వారు కోరారు. ఈ సమావేశంలో భారత కార్మిక సంఘాల సమైఖ్య జిల్లా నాయకులు పై. పుల్లయ్య, ఎ. శరత్, హమాలి నాయకులు సూరిబాబు, సత్యం, విశ్వనాథం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుంటపాడు గ్రామాన్ని సందర్శించిన తహసీల్దార్

*వేంసూరు, జూన్ 27, (ప్రభాతవార్త):*

వేంసూరు మండల పరిధిలోని ఎర్రగుంటపాడు గ్రామంలో యానాదుల కాలనీని తహసీల్దార్ సీహెచ్. రాజు గురువారం సందర్శించారు. గత రెండు రోజుల క్రితం ఎర్రగుంటపాడుగ్రామంలో నివాసముంటున్న యానాదులు పలు మౌలిక వసతుల సమస్యలపై సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేయడం జరిగిందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రగుంటపాడు సమస్యలపై స్పందించిన తహసీల్దార్ యానాదులకాలనీలో వారు పడుతున్న ఇబ్బందులను పరిశీలించి, సమగ్రంగా విని సమస్యల పరిష్కారానికి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం పారు. ఇప్పటి వరకు ఈ గ్రామానికి ఏ అధికారులు రాలేదని, తహసీల్దార్ రాజు వచ్చి సమస్యలు పరిష్కరిస్తామని హామీ



ఇవ్వడం సంతోషకరమైన విషయమని ఈ సందర్భంగా ఆయన యానాదుల కాలనీ ప్రజల తరుపున దండు ఆదినారాయణ తహసీల్దార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నారావు, అంజమ్మ, రంజాన్‌బి, లాల్ మహ్మద్, సుజాత, అర్జున్‌రావు,, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ వెల్లడి**



*నేలకొండపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:*

పరిసరాల పరిశుభ్రతతో పాటు విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్ వెల్లడించారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం (ఎన్‌డిడి) లో భాగంగా గురువారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల నందు స్థానిక ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. అనిమియా ప్రోగ్రామ్ పట్ల విద్యార్థినులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఎల్‌బిండోజోల్ 400ఎంజి మాత్రలను వైద్య సిబ్బంది మింగించారు. పాఠశాల ఆవరణలో శానిటేషన్ కార్యక్రమాలను వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్ పరిశీలించి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్స్‌పాల్ ప్రమీల, ఉపాధ్యాయులు పి.ప్రభాకరరావు, డాక్టర్ నిరోషా, ఎంపిహెచ్‌ఈవోలు వీరన్న, చంద్రశేఖరరావు, పాఠశాల హెల్త్ సూపర్‌వైజర్ దివ్య, ఏఎన్‌ఎం యశోద, ఆశవర్కర్‌లు పాల్గొన్నారు.

## అనాధ శరణాలయం విద్యార్థులకు అన్నదానం



*నేలకొండపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:*

హైదరాబాద్‌లో ఎంఫార్మసీ చదువుతున్న నేలకొండపల్లి గ్రామంకు చెందిన రేగూరి స్నేహిత తన జన్మదినోత్సవంను పురస్కరించుకుని గురువారం నగరంలోని అనాధ శరణాలయంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. దాదాపు రూ.10వేలు వెచ్చించి అనాధ విద్యార్థులకు అన్నదాన ం, స్వీట్లు పంపిణీ చేసారు. తన పుట్టిన రోజు వేడుకలను అనాధ శరణాలయంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థిని రేగూరి స్నేహిత తెలిపారు.

## శ్రీసోమేశ్వర ఆలయంలో డీఎఫ్ఓ పూజలు



*పాలకుర్తి, జూన్ 27 ప్రభాతవార్త :*

పాల కుర్తి మండలకేంద్రంలో శ్రీ సోమే శ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో జనగామ జిల్లా అటవీశాఖ అధికారి లావణ్య కుటుంబ సభ్యులతో కలిసి గురు వారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందచేశారు. ఆలయ ఈవో భాగం లక్ష్మిప్రసన్న, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు వాటర్ ఫిల్టర్స్ వితరణ



*కామేపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:*

చార్డు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కామేపల్లి మండల పరిధిలోని రామకృష్ణాపురం, హరిచంద్రపురం, శ్రీ రామ్ నగర్, జోగ్గూడెం, కెప్టెన్ బంజర ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 200 మంది విద్యార్థులకు అవసరమైన వాటర్ బాటిల్స్, నోటు పుస్తకలు, పెన్నులు, పెన్సిల్స్, పలకలు, స్కెచ్ పెన్నులు, ఎరేజర్లు, చెక్ మరలు, కలర్ పెన్సిల్స్‌ను గురువారం అందజేశారు. అదేవిధంగా శ్రీరామ్‌నగర్, జోగ్గూడెం పాఠశాలలకు వాటర్ ఫిల్టర్స్‌ని అందజేశారు. ఓటిఎఫ్ ( సిఎఎస్‌ఎపి) వారి ఆర్థిక సహకరంతో విద్యార్థులకు పంపిణీ చేశారు. అదేవిధంగా పాఠశాలల్లో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు డ్రాయింగ్ బుక్స్ కూడా అందించారు. ఈ కార్యక్రమంలో చార్డు సంస్థ అధ్యక్షులు సామల బాబు, కో ఆర్డినేటర్ జర్పుల రవీందర్, హరిత కాటన్ చైర్మన్ గుగులోత్ రాందాస్ నాయక్, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు భాగం రంగారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రత్న కిరణ్, డి.ఇందిరా, ఉపాధ్యాయులు సుశీల, జే.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్‌బాపూజీ రాష్ట్ర అవార్డునకు దరఖాస్తుల ఆహ్వానం

*జనగామ టౌన్, జూన్ 27 ప్రభాతవార్త :*

జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారులకు కొండ లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డునకు ఔత్సాహికుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జనగామ చేనేత, జౌళిశాఖ సహాయ సంచాలకులు చౌడేశ్వరి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనగామ జిల్లాలోని చేనేత కళాకారులు ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారులకు కొండ లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డునకు ఔత్సాహికుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ అవార్డులు చేనేత కళాకారులకు, చేనేత డిజైనర్లకు వారి వృత్తిలో నైపుణ్యత, ప్రత్యేకతల ఆధారంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. అవార్డు గ్రహీతలకు రూ.25వేల నగదు, చేనేత శాలువా మెమెంటో, మెరిట్ సర్టిఫికెట్‌తో సత్కరించడం జరుగుతుందన్నారు. చేనేత కళాకారులు 2023, డిసెంబరు 31నాటికి 30సంవత్సరాల వయసు కలిగి చేనేతరంగంలో పదిసంవత్సరాలకు తగ్గకుండా అనుభవం కలిగి ఉండాలని, చేనేత డిజైనర్లు 25సంవత్సరాల వయసు కలిగి చేనేత డిజైన్స్ రంగంలో ఐదుసంవత్సరాలు తగ్గకుండా అనుభవం కలిగి ఉండాలని కోరారు. పై అర్హతలు కలిగిన ఔత్సాహికులు నిర్ణీత దరఖాస్తు ఫారం నింపి చేనేత, జౌళిశాఖ జనగామ వారి కార్యాలయంలో జూలై 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు ఫారం, ఇతర వివరాల కొరకు సహాయ సంచాలకులు చేనేత జౌళిశాఖ జనగామ కార్యాలయం సంప్రదించాలని పేర్కొన్నారు.

## మండలపరిషత్ నిధులపై వెంటనే ప్రత్యేక సమావేశం నిర్వహించాలి

*చిల్పూరు, జూన్ 27 ప్రభాతవార్త :*

మండలపరిషత్ నిధులపై వెంటనే ప్రత్యేకసమవేశం నిర్వహించాలని వెంకటాద్రిపేట వెంకటేశ్వర్లపల్లి ఎంపీటీసీ ఎన్నకూస కుమార్ తెలిపారు. చిల్పూరు మండలకేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత సర్వసభ్య సమావేశంలో మండలంలో గత నాలుగున్నర సంవత్సరాలుగా వచ్చిన నిధుల వివరాలు, ఖర్చులు సంబంధించి న వివరాలు అడిగినా పదిహేను రోజుల్లో ఇస్తామని చెప్పి రెండునెలలైనా ఇప్పటివరకు అధికారులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అంతేగాకుండా ఇంకో నాలుగు రోజుల్లో ఎంపీటీసీల పదవీకాలం పూర్తి కావసుతన్న మండలంలో 2023-24సంవత్సర కాలంలో వచ్చిన నిధులు ఇప్పటివరకు ఎంపీటీసీలను ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వచ్చిన బడ్జెట్‌ను అన్ని గ్రామాలకు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఇప్పటివరకు దాదాపు 20లక్షల రూపాయల వరకు మండలపరిషత్ నిధులు ఉన్నప్పటికీ గ్రామాల్లో కనీసం చిన్న చిన్న పనులు అయినా చేయలేని పరిస్థితి అధికారుల నిర్లక్ష్యంతో ఏర్పడుతుందన్నారు. ఇప్పటికైనా సమావేశాన్ని ఏర్పాటు చేసి గ్రామాల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించుకునే విధంగా రూపాయలను అన్ని గ్రామపంచాయతీలకు ఇచ్చేవిధంగా అధికారులు చొరవ తీసుకోవాలని ఆయన అన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## చిన్నారిని ఆశ్వీరదించిన మేకల మల్లిబాబు యాదవ్



*కామేపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన జక్కుల సైదులు దేవకమ్మల మనవరాలు, జక్కుల వెంకటనారాయణ ఉమ శ్రీల కూతురు చి.మనస్విని పుష్పాలంకరణ వేడుక కార్యక్రమం స్థానిక ఫంక్షన్ హాల్ లో వైభవంగా గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొనిచిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అక్కడకు విచ్చేసిన యాదవ కుల బంధువులును ఆప్యాయంగా పలకరించిన సందర్భంలో గొర్రెల స్కాం ప్రస్తావన గురించి, కట్టిన డిడిలప్రస్తావన గురించి మాట్లాడుతూ దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో విచారణ కొనసాగుతుందని జిల్లాల రిపోర్టులు ఏసిబీ, ఈడీ శాఖలు పరిశీలిస్తున్నాయని, విచారణ అనంతరం గొర్రెల స్కాంపై ఒక క్లారిటీ వస్తుందని, దీని వెనకాల ఉన్న అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులను కూడా విచారించాల్సి న అవసరం ఉందని తెలిపారు. విచారణ అనంతరం కురుమ యాదవులకు రుణాల ప్రక్రియను ప్రభుత్వం వేరే తీరుగా ప్రకటించే అవకాశం ఉందని, ప్రస్తుతం డీడీల డబ్బులు తిరిగి తీసుకోవచ్చని వాటికి సంబంధించిన ఆధార్, పాస్ బుక్, డబ్బులు కట్టిన రసీదు, జిరాక్స్, దరఖాస్తును జిల్లా పశుసంవర్ధక శాఖ శాఖ కార్యాలయంలో ఇచ్చినట్లయితే డబ్బులు మీ ఖాతాలో జమ చేయబడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్కుల బ్రహ్మయ్య, మురారి నర్స య్య, దేవరాజు, శీలం పుల్లయ్య, పచ్చిపాల నరేష్, మార్గం లక్ష్మినారాయణ, బుర్ర ముత్తయ్య, రసాల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## టేకుల తండా జిపిఎస్ ను ఆకస్మికంగా సందర్శించిన ఎంఈఓ



*కామేపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం టేకుల తండా జిపిఎస్ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి కె.వెంకటేశ్వరరావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఉచిత దుస్తులు, పాఠ్యపుస్తకములు, నోటు పుస్తకముల పంపిణీ వివరాలను ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యా పరంగా వారిని చదివించి వ్రాయించి విద్యార్థులను ప్రశంసించినారు. పాఠశాల అడ్మిషన్లు భాగంగా 100 శాతం నమోదు చేసినందుకుగాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ప్రశంసించారు. మధ్యాహ్న భోజనం రుచి చూశారు. భోజనం బాగుందని సంతృప్తి వ్యక్తపరిచారు. పాఠశాల వాతావరణం భౌతికంగా చాలా మంచిగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.రాజేశ్వరి, ఉపాధ్యాయులు మాలోతు రాజనాయక్, సపవట్ కిషన్ నాయక్ పాల్గొన్నారు.

# వరద ముప్పు నివారణకు యాక్షన్‌ప్లానే కీలకం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్27 – ప్రభాతవార్త:**

వరద ముప్పుతో భయం లేదనే భరోసాను ప్రజల్లో కల్పించేలా యాక్షన్‌ప్లాన్‌తో జిల్లా యంత్రాంగం సన్నద్ధమవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గోదావరి వరదలపై సంసిద్ధత – సహాయక చర్యలపై గురువారం కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రహదారులు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయశాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజ్ పాల్గొన్నారు. సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతు జిల్లాకు యువ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో పాటు సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవం ఉన్న అధికారులు ఉన్నారని, వీరంతా సమన్వయంతో పనిచేస్తే వరదల ముప్పును దీటుగా ఎదుర్కోవచ్చన్నారు. వరదల ముంపుతో ప్రజలు ఇబ్బందిపడకుండ సరైన యాక్షన్ ప్లాన్‌తో సన్నద్ధమవ్వాలని, ప్లానింగ్ లేక గతంలో ఉత్పన్నమైన సమస్యలు పునరావృతం కావొద్దన్నారు. అవసరమైన ఆధునిక యంత్రపరికరాలను సమకూర్చుకోవాలన్నారు. వరదలను ఎదుర్కోడానికి అవసరమైన నిధులను అందుబాటులో ఉంచుతామన్నారు. అధికారుల నుంచి పారదర్శకత, ప్రజల పట్ల జవాబుదారితనాన్ని ఆశిస్తున్నామన్నారు. ఏకపక్షంగా వ్యవహరించకుండా అధికారుల సూచనలను వినడంలో తమకు ఎటువంటి బేషజాలు లేవన్నారు. సమస్యలపై చూపే శ్రద్ధ ఫలితాల్లో కనిపిస్తుందని, ప్రజా సమస్యలపై అధికారులు కమిట్‌మెంట్‌తో వ్యవహరించాలన్నారు. వరదల్లో ప్రాణనష్టం జరుగకుండా అధికారులు సీరియస్‌గా వ్యవహరించాలన్నారు. వరదల నిర్వహణ చర్యలు ప్రభుత్వం పట్ల ప్రజల్లో విశ్వాసం కల్పించేలా ఉండాలన్నారు. ఫామాయిల్ సాగు విస్తీర్ణం పెంచేలా అధికారులు కృషి చేయాలన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతు కమ్యూనికేషన్ వ్యవస్థ విస్తరించని కాలంలోనే వరద ముంపు ప్రాంతాల్లో పనిచేసిన అనుభవమున్న అధికారులు జిల్లాలో ఉన్నారని, వరద ముంపు ప్రాంతాలు ఆంధ్రాకు వెళ్లాయని అయినా అప్రమత్తంగా ఉండాలన్నారు. గోదావరి ముంపును నివారించడంలో షట్టర్ల కీలకమని వాటిని మెరుగుపరచుకొని, కెపాసిటి ఉన్న మోటార్లను సమకూర్చుకుంటే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చన్నారు. ఎగువ ప్రాంతాల్లో వరదల రాకను దృష్టిలో ఉంచుకొని పరిస్థితులకు అనుగుణంగా తక్షణ నిర్ణయాలకు సన్నద్ధంగా ఉండాలన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతు వరదల్లో ప్రాణనష్టం, ఆస్తి నష్టం చోటు చేసుకోకుండా అధికారులు సమర్థవంతంగా వ్యవహరించాలన్నారు. విపత్తులను ఎదుర్కోవడంలో సామర్థ్యం కనిపిస్తుందన్నారు. రోడ్ల మధ్య గ్యాప్‌లనుగుర్తించాలన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతు వరదల సమయంలో అధికారులు సకాలంలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. రోడ్లు తెగిపోతే వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. అవసరమైతే ఎస్‌జీఎఫ్ నిధులను వినియోగించుకోవాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు,సర్పంచుల పదవీకాలం ముగిసినందున ప్రత్యేకాధికారులు చైతన్యవంతంగా వ్యవహరిస్తు, అందుబాటులో ఉండాలన్నారు. వైద్యసిబ్బంది పరిస్థితులకు సన్నద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, కోరం కనకయ్య, రాందాస్ నాయక్, తెల్లం వెంకటరావు, ఆదినారాయణ, జడ్పీ అధ్యక్షుడు కంచర్ల చంద్రశేఖర్, ఐటీడీఏ పీఓ రాహుల్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.






# ఎమ్మెల్యే పాయంను పరామర్శించిన మంత్రి పొంగులేటి

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27 :**

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం పరామర్శించారు. మణుగూరులోని ఎమ్మెల్యే పాయం నివాసానికి వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే మాతృమూర్తి రాములమ్మ దశదిన కర్మలకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే పాయంను వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, రాందాస్‌నాయక్, కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య, జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, విజయాబాయ్, ఎడవెల్లి కృష్ణ, మాజీ జడ్పీచైర్మన్ చందా లింగయ్యదొర, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయంను పరామర్శించిన మంత్రి సీతక్క



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దనసరి సీతక్క గురువారం పరామర్శించారు. మణుగూరులోని ఎమ్మెల్యే పాయం నివాసానికి వచ్చిన ఆమె ఎమ్మెల్యే మాతృమూర్తి రాములమ్మ దశదిన కర్మలకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే పాయంను వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామప్రాజెక్టు ట్రయల్ రన్ సక్సెస్








**అశ్వాపురం,జూన్28,ప్రభాతవార్త.**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలపరిధిలోని బీజీ కొత్తూరు వద్ద వున్న సీతారామప్రాజెక్టు ఫేస్-1పంప్‌హౌజ్ ట్రయల్ రన్ సక్సెస్ అయింది.ఈ నెల 13న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర సాగునీటి పారుదల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రెవెన్యూ గృహ నిర్మాణ పౌరసమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత జౌళి శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలసి పంప్‌హౌజ్‌ను సందర్శించిన విషయం పాఠకులకు విదితమే.సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పంప్‌హౌజ్-1నిర్మాణపనులను పరిశీలించిన అనంతరం పవర్ సప్లైను ప్రారంభించారు.ఈ ఏడాది లక్షన్నర ఎకరాలకు గోదావరి జలాలను అందించేందుకు గురువారం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో ఇరిగేషన్ శాఖ అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు.నీటిపారుదల శాఖ సలహాదారు పెంటారెడ్డి స్విచ్చాన్ చేయగానే గోదావరి జలాలు పంప్‌హౌజ్ వద్ద ఎగిసిపడ్డాయి.ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ ప్రాజెక్టుకు భూములు అప్పగించిన రైతులకు అహర్నిశలు శ్రమించి విజయవంతంగా ట్రయల్ రన్ పూర్తిచేసిన ఇరిగేషన్ అధికారులకు పాదాభివందనాలు తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు మహబూబాబాద్ జిల్లాలో 9లక్షల ఎకరాలకు గోదావరి జలాలను అందించే లక్ష్యంతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఏన్కూరు లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌కు అనుసంధానం చేస్తామని అన్నారు.పంప్‌హౌజ్‌కు రెండు కిలోమీటర్ల దూరంలోవున్న కేవలం వర్షాధారంపై ఆధారపడిన తుమ్మలచెరువులో గోదావరి జలాలను ఎత్తిపోయాలని స్థానిక రైతులు మంత్రి తుమ్మలను అభ్యర్థించగా స్పందించిన మంత్రి గోదావరి జలాలను తప్పకుండా తుమ్మలచెరువుకు అనుసంధానం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య ఎంపీపీ ముత్తినేని సుజాత నీటిపారుదల శాఖ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల దుశ్చర్య అంటూ వెలసిన కరపత్రాలు

**చర్ల, ప్రభాతవార్త :**




ఇటీవల ములుగు జిల్లా వెంకటాపురం మండలం చొక్కాల గ్రామస్తులు సుమారు 100 నుంచి 150 మంది సమీప అడవిలో ఉన్న బెడెం మల్లన్న స్వామిని దర్శించుకోవడానికి కాలినడకన వెళ్ళే క్రమంలో మార్గమధ్యలో కర్రిగుట్టల వద్ద అమర్చిన మందుపాతరపై ద్రరా సునీత అనే మహిళ కాలు వేయగా ఎడమ కాలు తీవ్రంగా గాయపడడంతో సుమారు 25 కిలో మీటర్లు డోలిలో మోసుకుని వచ్చి ఆసుపత్రికి తరలించిన విషయం విధితమే. కాగా ఈ ఘటనకు సంబంధించి గురువారం మావోయిస్టు స్వార్థ ప్రయోజనాల కోసం అమాయక పేద ప్రజలు బలువుతున్నారని, ఐఈడీ, బూబిట్రాప్స్‌లను పోలీసుల కోసం కాకుండా అమాయక ఆదివాసీ, గిరిజన, పేద ప్రజల కోసం పెట్టి వారిని అడవికి దూరం చేయాలని చూస్తున్నారని కరపత్రాలు వెలిసాయి. అదేవిధంగా నిజ నిర్ధారణ పేరుతో హడావిడి చేసే ప్రజాసంఘాలు, ద్రరా సునీత విషయంలో ఎందుకు స్పందించడం లేదని, మహిళల గురించి మాట్లాడే మహిళా సంఘాలు సాటి మహిళపై జరిగిన దాడిపై నోరు మెదపకపోవడం బాధాకరమని ఆ కరపత్రంలో పేర్కొని ఉంది.